RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 ‖ సంచిక :79 ‖ హైదరాబాద్ ‖ గురువారం, ఏప్రిల్ 18, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# రైతుల చుట్టూ రాజకీయం

*తెలంగాణలో మాత్రం స్థానిక అంశాలనే ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రధాన ఎజెండాగా ప్రచారం చేస్తున్నాయి. అందులోను రైతు సంబంధింత అంశాల చుట్టే అటు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తిరగడం విశేషంగా చెప్పాలి.*

- విచిత్రంగా పార్లమెంట్ ఎన్నికల ఎజెండా
- దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎజెండా అంతా జాతీయ రాజకీయాలపైన నడుస్తోంది.
- ఆయా రాష్ట్రాల్లో కూడా ఎన్డీయే, ఇండియా కూటమి పార్టీలు జాతీయ రాజకీయ అంశాలే ప్రాధాన్య అంశాలుగా ప్రచారం
- తెలంగాణలో మాత్రం స్థానిక అంశాలనే ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రధాన ఎజెండాగా ప్రచారం
- అందులోను రైతు సంబంధింత అంశాల చుట్టే అటు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తిరగడం విశేషం

**హైదరాబాద్**

తెలంగాణలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ఎజెండా విచిత్రంగా ఉంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎజెండా అంతా జాతీయ రాజకీయాలపైన నడుస్తోంది. మోదీ మరో మారు ప్రధాని అని బీజేపీ.. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారు లేదా మార్చేస్తారంటూ కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేపడుతోంది. ఆయా రాష్ట్రాల్లో కూడా ఎన్డీయే, ఇండియా



# సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ

- దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని పిటిషన్ దాఖలు
- 2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ఎర చూపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నం
- ఈ వ్యవహారాన్ని తెలంగాణ ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది

**ఢిల్లీ:**

గురువారం సుప్రీం కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ జరగనుంది. ఈ కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. చంద్రబాబు న్యాయవాది సిద్దార్థ లుథ్రా గత విచారణలో వాయిదా కోరారు. జస్టిస్ సుందరేష్, జస్టిస్ .



# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎస్
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎస్
- రాములవారి కల్యాణంలో పాల్గొన్న మంత్రులు భట్టివిక్రమార్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఒంటిమిట్టలో 22న సీతారాముల కల్యాణం

**భద్రాచలం**

భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో వైభవంగా సీతారాముల కల్యాణం జరుగుతోంది. ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి... స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కల్యాణం చూసేందుకు ఎత్తున భక్తులు భారీగా తరలి వచ్చారు. కల్యాణ మహోత్సవంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం గం. 12.30

# కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బీఆర్ఎస్ పునాదులే కూల్చేస్తాం



- ఎన్టీఆర్ వెన్నుపోటులో బాబు వెంటే కేసీఆర్: మంత్రి కోమటిరెడ్డి
- దేశంలోనే దరిద్రమైన పాలన అందించిన ఘనత కేసీఆర్‌దేనని ఎద్దేవా
- రేవంత్ రెడ్డిని చూడలేక కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శ
- మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగిన వ్యక్తి అని ప్రశంస
- మెదక్‌లో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు: కోమటిరెడ్డి
- 'ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం
- మేము గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఒక్కరు కూడా మిగలరు
- మూడు నెలల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుంది.

**నల్లగొండ**

కేసీఆర్ కనుక కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే బీఆర్ఎస్ పునాదులే కూల్చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన సమయంలో కేసీఆర్ కూడా చంద్రబాబు వెంటే ఉన్నారన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... దేశంలోనే దరిద్రమైన పాలించిన అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూడలేకే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కనుక గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ పార్టీలో మిగలడానికి ఎవరూ ఉండరని వ్యాఖ్యానించారు. మరో మూడు నెలల్లో బీఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి అని ప్రశంసించారు. మెదక్‌లో వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసినా బీఆర్ఎస్ గెలిచేది లేదన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ అంశంలో మాజీ



# బీజేపీ 150 సీట్లకే పరిమితం

- 'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేను
- 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో 180 సీట్లు గెలుస్తుందని అనుకున్నా
- కానీ, బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుంది
- కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది
- మాది ఉత్తరప్రదేశ్‌లో చాలా బలమైన కూటమి.
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# భారతదేశ జనాభా 144కోట్లు!

- యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ నివేదిక..!
- శాతం మంది 0-14 సంవత్సరాల వయసున్న ఉన్నారు
- 17శాతం మంది 10-19 సంవత్సరాల మధ్య వయస్కులున్నారు
- జనాభాలో 68 శాతం మంది 10-24 ఏళ్ల మధ్య వయస్కులు
- 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 121 కోట్లు
- 2006 నుంచి 2023 మధ్య భారత్‌లో బాల్య వివాహాల శాతం 23శాతంగా ఉంది
- ప్రసవ సమయంలో శిశు మరణాలు తగ్గుముఖం పట్టాయని నివేదిక



# అభ్యర్థుల నామినేషన్లపై బీజేపీ నయా ప్లాన్

- తరలిరానున్న నేషనల్ లీడర్స్
- ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు సిద్ధం
- ఇటు తెలంగాణ బీజేపీ మాత్రం నామినేషన్లపై ప్రత్యేక దృష్టి
- నామినేషన్ కార్యక్రమాలను గ్రాండ్‌గా నిర్వహించేలా ప్రణాళిక
- అభ్యర్థుల నామినేషన్‌లకు గెస్ట్‌లుగా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు

**హైదరాబాద్,**

ఏప్రిల్ 17: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. ఇక రేపటి (గురువారం) నుంచి నామినేషన్ల ఘట్టం కూడా మొదలుకానుంది. దీంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇటు తెలంగాణ బీజేపీ మాత్రం నామినేషన్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి సరికొత్త రీతిలో నామినేషన్లను వేయించాలని బీజేపీ నిర్ణయించింది. నామినేషన్ కార్యక్రమాలను గ్రాండ్‌గా నిర్వహించేలా ప్రణాళికను రూపొందించింది బీజేపీ కార్యాలయం.

అభ్యర్థుల నామినేషన్‌లకు గెస్ట్‌లుగా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎంలు వచ్చేలా ప్లాన్ చేసింది. అనుకున్నదే తడువుగా జాతీయ నేతలకు స్టేట్ బీజేపీ ఆహ్వానాలు పంపింది కూడా. ఇక.. బీజేపీ అభ్యర్థుల నామిషన్ కోసం గుజరాత్ ముఖ్యమంత్రి, ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. ఒక్కో అభ్యర్థి



# సంపాదకీయం

## రైతుల్లో ఆశల జల్లులు

ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా మించి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం, స్కైమెట్ ముందస్తు అంచనాలు రైతులకు ఆనందం కలిగించే శుభవార్త. ఈ దఫా కూడా ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులే ఉంటాయనే వార్తల మధ్య వర్షాలు దండిగానే కురుస్తాయనే ఐఎండి అధికారిక ప్రకటన ఒక్క వ్యవసాయ రంగంలోనే కాకుండా దానికి అనుబంధంగా ఉన్న అన్ని రంగాలకు కూడా ఆనందకరమైన వార్తనే. అయితే గత ఖరీఫ్ సీజన్‌కు ముందు కూడా ఐఎండి సాధారణ వర్షపాతమే నమోదవుతుందనీ ముందస్తుగానే ప్రకటించినా ప్రస్తుత సీజన్‌లో 94 శాతం వరకే వర్షపాతం నమోదు కావడంతో రైతుల్లో ఇంకా వానలపై నమ్మకం కలగడం లేదు. అభివృద్ధి చెందిన దేశాల మాదిరిగా మన దేశంలో కూడా వర్షాలు, వరదలు, ఎండలు, అతిశీతలం లాంటి వాతావరణ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేసే ఆధునిక వ్యవస్థ ఇంకా ఇక్కడ ఏర్పాటు కాలేదు. అమెరికాలో రైతులే కాకుండా ప్రజలు కూడా అక్కడి వాతావరణ హెచ్చరికల గురించి అధికారిక వాతావరణ వ్యవస్థలపై ఎక్కువగా ఆధారపడతారు. అక్కడి అంచనాలు దాదాపుగా 99 శాతం ఖచ్చితంగా ఉంటాయి. ఆ స్థాయిలో మనకింకా వాతావరణ వ్యవస్థలు ఏర్పడలేదు. దీని కారణంగానే మన వాతావరణ అంచనాలపై పూర్తిగా విశ్వాస పరిస్థితి ఏర్పడలేదు. అయినా అనుకూల దృక్పథంతో మనకు వచ్చే సీజన్‌లో మంచి వర్షాలే కురుస్తాయని ఆశిద్దాం. దానికి తగినట్లుగా వ్యవసాయ శాఖ ప్రణాళికలను సిద్ధం చేయాలి. ఒకవేళ వాతావరణం అనుకూలించకపోతే అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ ప్రణాళికలతో యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. ఇక ఐఎండి అంచనాలను పరిశీలిస్తే, సాధారణం అంటే జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో నైరుతి రుతుపవనాల కారణంగా సుదీర్ఘకాల సరాసరి వర్షపాతం 96 నుంచి 104 శాతం వరకు 868 మి.మీ వర్షం కురుస్తుందని ప్రామాణికంగా అర్థం చేసుకోవాలి. జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ వాటా 17.6 శాతమే. ఇది రకరకాల కారణాల వల్ల ప్రతియేటా తగ్గుతూ వస్తున్నది. ఇది ఆందోళనకర పరిణామమే. అయితే జాతీయ ఆదాయానికి వర్షాధార పంటభూముల నుంచి వచ్చే ఆదాయం 55 నుంచి 60 శాతం వరకు ఉంటుంది. దేశం సగానికి సగం సాగు భూముల్లో 141.4 మిలియన్ హెక్టార్ల భూములు నీటి పారుదల సౌకర్యం లేనివి. కేవలం వర్షాధారంగానే సాగు అవుతుంటాయి. ఐదింట మూడొంతుల కంటే ఎక్కువ మంది రైతులు ఎలాంటి నీటిపారుదల సౌకర్యం లేక తమ భూములను వర్షాధారంగా పండించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం రైతులకు శుభవార్త గానే పరిగణించక తప్పదు. అయితే ఈ ముందస్తు అంచనాలు ఎప్పుడూ కచ్చితంగా ఉండవు. గత ఏడాది ఐఎండి (భారత వాతావరణ విభాగం) సాధారణ వర్షపాతం ఉంటుందని ముందుగా తెలియజేసినప్పటికీ, సాధారణం కన్నా తక్కువ గానే సుదీర్ఘకాల సరాసరిలో 94 శాతం వరకే వర్షం కురిసింది. సాధారణం లేదా సాధారణం కన్నా మించి వర్షపాతం అన్న అంచనాలు ఆయా సీజన్‌లో మొత్తం వర్షపాతాన్ని సూచిస్తాయి తప్ప ప్రాదేశిక, తాత్కాలిక వర్షపాతం పరిస్థితిని చెప్పలేవు. అవి చాలా అసమానంగా కూడా ఉంటాయి. ఎల్‌నినో, లానినో ప్రభావం ఆధారంగా ఐఎండి, స్కైమెట్ అంచనాలు వెలువడుతుంటాయి. ఎల్‌నినో వర్షాభావ పరిస్థితిని చెప్పగా, లానినో విపరీతంగా వర్షాలు కురిసే పరిస్థితిని చెబుతుంది. పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతంలో సముద్ర ఉపరితలం వేడెక్కడంపై ఎల్‌నినో ప్రభావం అంచనా వేస్తారు. ఇది గత ఏడాదిలా నైరుతి రుతుపవనాలను బలహీనం చేయవచ్చు. ఈ ప్రభావంతో సీజన్ బలహీనంగానే ప్రారంభం కావచ్చునని స్కైమెట్ అంచనా. ఐఎండి కూడా ఇంచుమించు ఇదే విధంగా అంచనా వేసింది. అయితే ఈ రెండు సంస్థలు లానినో విషయంలో ఏకాభిప్రాయం వెలిబుచ్చాయి. పసిఫిక్ సముద్రం ఉపరితలం వేడి చల్లారి ఆగస్టులో నైరుతి పవనాలు బలం పుంజుకుంటాయని చెబుతున్నాయి. హిందూ మహాసముద్రం లోని ద్విధ్రువ పరిస్థితులు వర్షాగమనానికి అనుకూలంగా ఉంటాయని ఐఎండి సూచిస్తోంది. పశ్చిమ హిందూ మహాసముద్ర ఉపరితలం వేడెక్కితే, తూర్పు హిందూ మహాసముద్ర ఉపరితలం చల్లగా ఉంటుందని చెబుతున్నారు. రెండవ అర్థభాగ సీజన్‌లో మొదటిభాగం వాతావరణ పరిస్థితులు కన్నా మెరుగ్గా ఉంటుందని అంచనా. ఖరీఫ్ సీజన్ లేదా వేసవిలో జూన్, జులైలో వరి, చిరుధాన్యాలు, కాయధాన్యాలు, సోయాబీన్ వంటివి సాగు చేయడానికి కీలకమైన కాలం. వీటికి సాధారణ, సాధారణానికి మించి వర్షపాతం లభిస్తే చాలా మేలు జరుగుతుంది.

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిన" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో



భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన

– నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలని గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, కుర్రా జితేంద్ర బాబు లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షించే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగలమని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిరక్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత గత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇలా ఉంటే తెరాస ప్రభుత్వంలో ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ చీఫ్ విప్ గా చేరాక, ఆయన చొరవ కృషి, కృత నిశ్చయం ఫలితంగా, పర్యాటక శోభను సంతరింప చేయాలనే తపన కారణంగా, 2018 జనవరి ఆరవ తేదీన నాటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ల చేతుల మీదుగా రెండు బోట్లను ప్రారంభించారు. 50 సీట్ల కెపాసిటీతో "శాతకర్ణి", 25 సీట్లు కెపాసిటీ గల "పులోమావి" తో పాటు 4 సీటర్ల స్పీడ్ బోట్ ను ప్రారంభించారు. మంత్రిగా కొప్పుల ఈశ్వర్ హరిత హెూటల్ ఏర్పాటు, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు చేపట్టడానికి కృషి చేశారు. మారిన ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేయూతను అందించి, పర్యాటక సంబంధంగా ఎంతో చేయాల్సి ఉంది. రాష్ట్ర చరిత్రతో విడదీయ రాని సహస్రాబ్దుల సంబంధాన్ని కలిగిన అపు రూప చారిత్రక బంధాన్ని తత్సంబంధ ఆధారాలను పరిరక్షించి, గోదావరి వద్ద రక్షణ గోడ నిర్మించి, కోటిలింగాల ఉనికిని కరుమరుగు కాకుండా ఉండ గలందులకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.

# యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా రామప్ప



18 ఏప్రిల్ రోజు ప్రపంచ దేశాలు "ప్రపంచ వారసత్వ దినం లేదా అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినం" వేదికలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్త చారిత్రక వారసత్వ కట్టడాలను గుర్తించడం, పరిరక్షణ మార్గాలను అన్వేషించడం, వారసత్వ సంపద సంరక్షణ ప్రాధాన్యాలను ప్రచారం చేయడం లాంటి లక్ష్యాలతో ప్రపంచ/అంతర్జాతీయ చారిత్రక వారసత్వ కట్టడాల దినోత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. 18 ఏప్రిల్ 1982న ఆఫ్రికాలోని ట్యూనీషియాలో ఐరాస ఏర్పాటు చేసిన "అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షం సంఘం" సమావేశంలో ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి గుర్తుగా 1983 నుంచి ప్రతి ఏట 18 ఏప్రిల్‌న "ప్రపంచ చారిత్రక వారసత్వ కట్టడాల దినం" పాటించుల పరిపాటిగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 800లకు పైగా చారిత్రక కట్టడాలను వారసత్వ సంపదలుగా యునెస్కో గుర్తించింది. ఇప్పటి వరకు భారత్‌కు చెందిన 33 సాంస్కృతిక కట్టడాలు, 07 సహజసిద్ధ ప్రదేశాలను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏకైన రామప్ప దేవాలయం మాత్రమే ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో చోటు దక్కించుకోవడం తెలంగాణ వాసులకు గర్వకారణం.

కాకతీయ రాజుల కట్టడం రామప్ప దేవాలయం:

ప్రశాంత ప్రకృతి ఒడిలో వెలసిన రామప్ప గుడిని రామలింగేశ్వర శివాలయంగా పిలుచుకుంటాం. ఇది ములుగు నగరానికి 19 కిమీ, వరంగల్‌కు 77 కిమీ, హాదరాబాద్?కు 209 కిమీ దూరంలో దక్షిణ భారత తెలంగాణ రాష్ట్రంలో ఉంటుంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట్ గ్రామ సమీపాన 1213లో కాకతీయ గణపతి దేవా రాజు పాలనలో జనరల్ రాచర్ల రుద్రా రెడ్డి నేతృత్వంలో నిర్మితమైన రామప్ప దేవాలయ కట్టడం నాటి శిల్పుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నది. మహాశివరాత్రి పర్వ దినాన రామప్ప దేవాలయంలో భారీ ఉత్సవాలు నిర్వహిస్తారు. శిల్పి రామప్ప నేతృత్వంలో భూమిజ శైలిలో 40 ఏండ్ల శ్రమతో నిర్మితమైన రామప్ప నాటి శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నది. కాకతీయ పాలనలో 'మార్కో పోలో' రామప్పను సందర్శించి మంత్ర ముగ్దుడై 'దేవాలయాల పాలపుంతలో అత్యంత ప్రకాశవంతంగా వెలిగే ధృవ తార రామప్ప' అని కొనియాడారని గుర్తు చేసుకోవాలి. రామప్ప ఆలయం 6 అడుగుల ఎత్తైన నక్షత్ర ఆకారంలో అత్యద్భుత సాండ్‌స్టోన్ శిల్పకళతో స్తంభాలు, గర్భాలయపై భాగాన నీటిలో తేలే ఇటుకల శిల్పకళా సంపదలు చూపరులను కట్టి పడేస్తాయి.

యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా రామప్ప ఎంపిక:

1213లో నిర్మితమైన రామప్ప దేవాలయ శిల్పకళా వైభవానికి ముగ్దులైన యునెస్కో ప్రతినిధుల బృందం తెలంగాణలోని ప్రఖ్యాత రామప్ప ఆలయానికి 'యునెస్కో వారసత్వ స్థలం'గా అంతర్జాతీయ గుర్తింపుకు ఎంపిక కావడం తెలంగాణ ప్రజలకు, దేశవాసులకు గర్వకారణంగా నిలిచింది. నీటిలో తేలియాడే ఇటుకలతో దాదాపు 800 ఏండ్ల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన రామప్ప శిల్పకళా సంపదకు ఎనలేని గుర్తింపు రావడం హర్షదాయకం. 2019లో యునెస్కో ప్రతినిధులు రామప్పను సందర్శించి నిశితంగా పరిశీలంచడం, 2020లో తుది జాబితాకు రామప్పను నామినేట్ చేయడం కూడా జరిగిన విషయం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా జాబితాలో 42 వారసత్వ కట్టడాలను పరిశీలనకు ఎంపిక చేయగా, నేడు చైనా వేదికగా నిర్వహించిన వర్చువల్ సమావేశంలో 'రామప్పకు యునెస్కో వారసత్వ కట్టడం'గా ఎంపిక చేశామని యునెస్కో ప్రతినిధులు ప్రకటించారు. భారత్ నుంచి ఎంపికైన ఏకైక వారసత్వ కట్టడంగా రామప్పకు అరుదైన గుర్తింపు రావడం విశేషంగా చెప్పవచ్చు.

శిల్పకళా వైభవానికి ప్రతీక రామప్ప దేవాలయం:

ప్రశాంత ప్రకృతి ఒడిలో వెలసిన రామప్ప గుడిని రామలింగేశ్వర శివాలయంగా పిలుచుకుంటాం. ఇది ములుగు నగరానికి 19 కిమీ, వరంగల్‌కు 77 కిమీ, హాదరాబాద్?కు 209 కిమీ దూరంలో దక్షిణ భారత తెలంగాణ రాష్ట్రంలో ఉంటుంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట్ గ్రామ సమీపాన 1213లో కాకతీయ గణపతి దేవా రాజు పాలనలో జనరల్ రాచర్ల రుద్రా రెడ్డి నేతృత్వంలో నిర్మితమైన రామప్ప దేవాలయ కట్టడం నాటి శిల్పుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నది. మహాశివరాత్రి పర్వ దినాన రామప్ప దేవాలయంలో భారీ ఉత్సవాలు నిర్వహిస్తారు. శిల్పి రామప్ప నేతృత్వంలో భూమిజ శైలిలో 40 ఏండ్ల శ్రమతో నిర్మితమైన రామప్ప నాటి శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నది. కాకతీయ పాలనలో 'మార్కో పోలో' రామప్పను సందర్శించి మంత్ర ముగ్దుడై 'దేవాలయాల పాలపుంతలో అత్యంత ప్రకాశవంతంగా వెలిగే ధృవ తార రామప్ప' అని కొనియాడారని గుర్తు చేసుకోవాలి. రామప్ప ఆలయం 6 అడుగుల ఎత్తైన నక్షత్ర ఆకారంలో అత్యద్భుత సాండ్‌స్టోన్ శిల్పకళతో స్తంభాలు, గర్భాలయపై భాగాన నీటిలో తేలే ఇటుకల శిల్పకళా సంపదలు చూపరులను కట్టి పడేస్తాయి. పేరిణి శివతాండవ నృత్య భంగిమలు: శిల్పి రామప్ప పేరున నిర్మితమైన ఏకైక కట్టడంగా రామప్ప దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దేవాలయ నిర్మాణాలలో పురాణాల ఆధారంగా మహిళా నృత్య సంగీత కళాకారులు, పలు జంతువులు, పలు మానవ శరీర భాగాలను అద్భుతంగా చెక్కగలగటం నమ్మశక్యంగా ఉండదు. ప్రధాన గుడికి ఇరువైపుల రెండు చిన్న శివాలయాలు, గుడి ఎదురుగా అందమైన నందీశ్వరుడు కొలువై ఉన్నారు. గుడిలోని నృత్యభంగిలను ఆధారంగా చేసుకొని నటరాజ రామకృష్ణ 'పేరిణి శివతాండవం' నాట్య రీతిని రూపొందించి బహుళ ప్రచారంలోకి తీసుకువచ్చారు. గత 800 ఏండ్లుగా పలు రాజుల పాలనలు, ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలను తట్టుకొని నిలిచిన రామప్ప గుడి 17వ శతాబ్దంలో కొంత భాగం ధ్వంసం కావడం విచారకరం. అర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నేతృత్వంలో కూలిపోయిన దేవాలయ భాగాల పునరుద్దరణ పనులు జరుగుతున్నాయి. రామప్ప ఆలయానికి 6 కిమీ దూరంలో 'కోట గుళ్ళ' వద్ద కూడా మరో శివాలయం ఉన్నది.

తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ నేతృత్వంలో రామప్ప దేవాలయం సమీపానగల చెరువు వద్ద కాటేజీలు, రెస్టారెంట్ల సదుపాయాలు కూడా పర్యాటకులకు కల్పించబడ్డాయి. దేశంలోనే యునెస్కో వారసత్వ కట్టడం'గా ఎంపికైన రామప్ప శివాలయాన్ని దర్శించి, శివయ్య దీవెనలు తీసుకుందాం. అపూర్వ శిల్పి రామప్పకు ఘన నివాళులు అర్పిద్దాం.

# యుద్ధాన్ని ఎగదోయొద్దు!

పశ్చిమాసియా నేడు పెను యుద్ధ విపత్తు అంచున ఉందన్నది నిజం. దీనికి అగ్గి రాజేసే పని చేయొద్దని పశ్చిమ దేశాల ప్రభుత్వాలు ఇజ్రాయిల్‌కు విజ్ఞప్తి చేశాయి. ఇటువంటి పైపై విజ్ఞప్తుల వల్ల ప్రయోజనం ఉండదు. దీనికి కచ్చితంగా అంగీకరించేలా యుద్ధోన్మాది నెతన్యాహు మెడలు వంచాలి. గత వారాంతంలో 300 డ్రోన్లు, క్షిపణులతో తమపై దాడి చేయడం ద్వారా ఇరాన్ కవ్వింపు చర్యకు పాల్పడిందని ఇజ్రాయిల్ నిందిస్తోంది. సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇజ్రాయిల్ కాన్సులేట్ లో ఇద్దరు జనరల్స్‌తో సహా 13 మంది సైనిక అధికారులను, దౌత్యవేత్తలను వైమానిక దాడి ద్వారా చంపేసిన తన అరాచక చర్య గురించి ఇజ్రాయిల్ మాట్లాడదు. దానిని వెనకేసుకొస్తున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలు ఆ ఊసెత్తవు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం డమాస్కస్‌లో కాన్సులేట్‌పై దాడి ఇరాన్‌పై జరిగిన దాడే అవుతుంది. ఇజ్రాయిల్ సాగించిన అరాచక చర్యను మాటమాత్రంగా కూడా ఖండించని ఈ దేశాలు ఇరాన్ ప్రతీకార చర్యను మాత్రం వెంటనే ఖండించాయి. డమాస్కస్‌లో జరిగిన దాడిలో 13 మంది ఇరానీ అధికారులు మరణించారు. దౌత్య కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, విధ్వంసం కానీ చోటుచేసుకోలేదు. ఇరాన్ ఏదో అకస్మాత్తుగా తీసుకున్న చర్యకాదు ఇది.

కొన్ని గంటల ముందే నోటీసు ఇచ్చింది. తన డ్రోన్లను ఇజ్రాయిల్ నిర్వీర్యం చేస్తుందని తెలుసు. ప్రతీకార చర్య తరువాత కాన్సులేట్‌పై దాడికి వన్‌టైమ్ పనిష్మెంట్ పూర్తయిందని, దీనిపై గనుక ఇజ్రాయిల్ మళ్లీ దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్‌ను ముగ్గులోకి లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే డమాస్కస్‌లో కాన్సులేట్‌పై దాడి చేసింది. ఇరాన్‌ను దుష్ట రాజ్యంగా పశ్చిమ దేశాలు చిత్రిస్తున్నాయి నిజానికి ఈ ప్రాంతంలో దుష్ట రాజ్యం ఏదైనా ఉన్నదీ అంటే అది ఇజ్రాయిలే. ఇరాన్ డ్రోన్ దాడిని ఇజ్రాయిల్‌తోబాటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ అడ్డుకున్నాయని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కెమరాన్ గొప్పగా చెప్పుకున్నారు. ఇజ్రాయిల్‌కు పలు అంచెల భద్రత కల్పిస్తున్న ఈ దేశాలు గాజాలో ప్రజలను రక్షించడానికి ఎలాంటి రక్షణ ఎందుకు కల్పించలేదు? పశ్చిమ దేశాల కపట వైఖరికి ఇదొక నిదర్శనం.

లెబనాన్, సిరియా, ఇరాక్‌లపై పలుమార్లు దాడులు చేసి, ఇరాన్‌ను రెచ్చగొట్టి, మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలను పెంచడం ద్వారా అమెరికా, పశ్చిమ దేశాల నుంచి మరింత సాయం పొందడం, దేశీయంగా తన అధికారం కొనసాగించుకోవడం లక్ష్యంగా నెతన్యాహు ఎత్తులు వేస్తున్నాడు. యుద్ధం ఆగితే నెతన్యాహు నేతృత్వంలోని మితవాద సంకీర్ణాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయిలీలు ఇప్పటికే ఆందోళనలు చేస్తున్నారు. అమాయకులను ఊచకోత కోయడం మినహా, బందీలందరినీ విడిపిస్తానని, హమాస్ నాయకత్వాన్ని నాశనం చేస్తానని పెట్టుకున్న యుద్ధ లక్ష్యాలేవీ నెరవేర్చలేదని, దేశాన్ని అప్రతిష్టపాల్జేస్తున్నారన్న ఆగ్రహం ఇజ్రాయిలీయుల్లో వ్యక్తమవుతోంది. రంజాన్ సందర్భంగానైనా గాజాలో కాల్పుల విరమణకు పిలుపునిస్తూ ఐరాస భద్రతా మండలి అత్యధిక మెజారిటీతో తీర్మానం చేసినప్పటికీ, ఇజ్రాయిల్ తన దాడులను తీవ్రతరం చేసింది. అమెరికా ఓటింగ్‌కు దూరం గా ఉండి, తీర్మానం ఆమోదానికి అనుమతించినా ఇజ్రాయిల్ తీరులో మార్పులేకపోవడం అమెరికా, పశ్చిమ దేశాల గుడ్డి మద్దతు ఫలితమే. నెతన్యాహు యుద్ధ నేరాలపై లాటిన్ అమెరికా దేశమైన నికరాగ్వా ఐసిసి బోనులో నిలబెట్టినా, పశ్చిమ దేశాల ఒత్తిళ్లతో శిక్షించలేని దుస్థితిలో ఉంది.

దౌత్యపరంగా తటస్థం అంటూనే పెగాసస్ తదితర స్పైవేర్లతో ఇజ్రాయిల్‌తో అల్లుకున్న మితవాద బంధాన్ని మోడీ సర్కారు కొనసాగిస్తోంది. ఇంత చేస్తున్నా ఇరాన్ సంయమనం పాటిస్తూనే.. ఇజ్రాయిల్ నౌకలో ఉన్న భారతీయులు 17 మందిని కలుసుకోవడానికి అనుమతించింది. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి వస్తున్న పాలస్తీనా అనుకూల వైఖరిని విడనాడడం ద్వారా యూదు దురహంకారానికి మద్దతు ఇవ్వడం దేశానికి ప్రమాదకరం. నౌకలో ఉన్న వారిని త్వరగా స్వదేశాలకు తరలించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి.

అమెరికా తొత్తుగా మారకుండా స్వతంత్రవైఖరిని తీసుకోవాలి. పాలస్తీనాపై దాష్టీకానికి ఇప్పటికైనా ముగింపు పలకాలి. పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు అందించడం మానాలి.

## ఒక్క అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధికి పూచీ నాది.
### బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



సత్తుపల్లి ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం లో ఖమ్మం పార్లమెంట్ బార తీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోదరావు ప్రచా రంలో బాగంగా మంగళవారం పెనుబల్లి మండలం వి. యం. బంజర ఆర్య వైశ్య వర్తక సంఘం సభ్యులను కలిసి ఓటు అభ్యర్థించారు.

మోడీ చేస్తున్న అభివృద్ధికి, అమలు పరుస్తున్న పథకాలు, దేశం, ధర్మం పట్ల ఉన్న నరేంద్ర మోడీ ప్రతినిధి గా ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజరిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, మున్న మిశ్రా, పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్ర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీరాములూరి కళ్యాణ

లింగాల ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): శ్రీరామ నవమి సందర్భంగా లింగాల మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముని కళ్యాణం కమనీయంగా బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ ఉత్సవంలో భాగంగా భజనపరులు కళాకారులు ఆటపాటలతో సంపూర్ణంగా జరిగింది.ఈ కళ్యాణానికి మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామ మహిళలు ప్రజలు ,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుడం జరిగింది.కళ్యాణోత్సవం అనంతరం దేవాలయ ఆవరణలో డాక్టర్ శ్రీనివాసులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కళ్యాణానికి వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ వారు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా త్రాగునీరు తదితర వసతులను ఏర్పాటు చేయడం జరిగింది.కళ్యాణ్ ఉత్సవంలో భాగంగా సామాజిక కార్యకర్తలు రాంజీ నాయక్ రాజుఆధ్వర్యంలో అప్పాయిపల్లి కమాన్ దగ్గర వచ్చిన భక్తులకు చలివేంద్ర ఏర్పాటు చేసి బాబు మీరు సరఫరా చేయడం జరిగింది.



## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):వైరా నియోజకవర్గ ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు బుధవారం వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సీతారామ చంద్రుల ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ లోక కళ్యాణాన్ని ప్రతి ఒక్కరు వీక్షించి నిండు జీవితాలను పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం...







కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరాం నది తీరాన గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీనావనవమి పర్వదినం సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు అర్చనలు హోమ కార్యక్రమం నిర్వహించి అనంతరం స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు ఇట్టి కల్యాణాన్ని తిలకించేందుకు కోరుట్ల పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వనతడుపుల మురళీ అడువాల ప్రభాకర్ పెడిమల్ల రాజు సునీల్ పైకారి రవి చిద్రాల రాములు ఆలయ ప్రధాన అర్చకులు శివ భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

ఉప్పల్, ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్, కామాక్షిపురం కాలనీకి సంబంధించిన ఎస్. సుణేహ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకుడు పాశికంటి నాగరాజ్ తెలియజేశారు.

అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా 85000 రూపాయలు మంజూరు చేయించి, ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలని వేధించిన ప్రిన్సిపల్ పై వేటు.

### ఎస్ఎంసి కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు.




ఖానాపురం ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి ): మండలంలోని బుధరావుపేట గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాలలోని సైన్స్ టీచర్ హారికను గత ప్రిన్సిపల్ దామర రాజేందర్ వేధింపులకు గురి చేయడంతో తట్టుకోలేక దోమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మోడల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్ మోడల్ స్కూల్ గేటుకు తాళం వేసి నిరసన తెలుపగా ఎట్టకేలకు ఉన్నతాధికారులు స్పందించి గత ప్రిన్సిపల్ రాజేందర్ పై వేటు వేసినట్లు విశ్వంయ సమాచారం మేరకు విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. అలాగే విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఏది ఏమైనా పాఠశాలలోని ఉపాధ్యాయులలో సమన్వయ%శీ% లోపించడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆగమయ్య గోచరంగా ఉంటుందని వారు తెలుపుతూ ఆలస్యంగానైనా మేలుకున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తు అయోమయం కాకుండా ఉపాధ్యాయురాలని వేధింపులకు గురి చేసిన గత ప్రిన్సిపల్ పై వేటు వేయడంతో వేధింపులకు గురి చేస్తున్న వారికి గుణపాఠంగా ఉంటుందని వారు తెలుపుతూ ఇలాంటి సంఘటనలు ఏ పాఠశాలలో జరిగిన వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటే రాబోయే భవిష్యత్తులో ఏ ఉపాధ్యాయుడు ఏ ఉపాధ్యాయులను ఉపాధ్యాయురాలను వేధింపులకు గురి చేయరని వారు తెలిపారు. ఇట్టి విషయం ఇన్చార్జి ఎంఈఓ రత్నమాలను వివరణ కోరగా మోడల్ స్కూల్ లో జరిగిన సంఘటనలపై ఉన్నత అధికారులకు నివేదికలను అందజేశామని తెలుపుతూ గత ప్రిన్సిపల్ పై వేటు వేసిన విషయంపై అడగగా మోడల్ స్కూల్ మేలుకు సమాచారం వస్తుందని ఇన్చార్జి ఎంఈఓ తెలిపింది. ఇట్టి విషయమై మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ సదాకర్ ను వివరణ కోరగా మంగళవారం ఈవినింగ్ మెయిల్ కు సమాచారం వచ్చినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలిపారు.

# శిరసనగండ్లలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం..

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ...వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు..





అచ్చంపేట 2024 ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం చారగొండ మండలం సిర్సన గండ్ల లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మేళ తాళాలు,వేదమంత్రోచ్చరణలు,భక్తుల కోలాహలం,ఆధ్యాత్మిక శోభ నడుమ కళ్యాణ మహోత్సవ వేడుకలు శ్రీరామనవమి సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీగా తరలి రావడంతో అర్చకులు సీతారాముల కల్యాణం మహోత్సవం భక్తుల మధ్యలో కనుల విందుగా జరిపించారు. అంతకుముందు సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి రాములవారితో సీత మెడలో తాళి కట్టించారు. ఈ కార్యక్రమం అనంతరం స్వామివారి ప్రసాద వితరణగా భోజన ఏర్పాట్లను చేశారు.ఎక్కడా ఎలాంటి ఇబ్బదులు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి దంపతులు, కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





చింతలమానేపల్లి, ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) మండలంలోని అన్ని గ్రామాలలో హనుమాన్ మందిర్ ఆలయాలలో సీతారాముల కల్యాణ మహోత్సవాలను చాలా ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలను కర్జవెల్లి గ్రామంలో భక్తులు, మహిళా భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్తులు కలిసి బుధవారం ఉదయం సీతారాములను మంగళ హారతులతో, భాజా భజంత్రీలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అభయ ఆంజనేయ ఆలయం మొదలుకొని 11 గంటల వరకు ఓంకార ఆశ్రమానికి చేరుకొని అనంతరం సీతారాములను 12 గంటల సమయంలో వేద బ్రహ్మనులు, వివిధ గ్రామాల భక్తబృందం, ఆసిఫాబాద్ భక్త పీఠాధిపతులతో, కళ్యాణ మహోత్సవం భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా జరిపించారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి దాదాపుగా 5000 మంది భక్తజనులు హాజరై సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్వామి-అమ్మవార్లకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. శ్రీ రాముని తరపున చాప్లే రోజా సుధాకర్ గంగాపూర్ వాస్తవ్యులు, సీతాదేవి తరపున డబ్బుల ఉమాదేవి మహేష్ బాలాజీ అంకొడ వాస్తవ్యులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ



కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు సీతారాముల కల్యాణానికి తోచిన కట్న కానుకలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ఓంకార్ ఆశ్రమం ట్రస్ట్, భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.





నర్సంపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా ప్రజలకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు ఆలయాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణం లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం వేలాది మంది భక్తులు రాములవారి కళ్యాణానికి చూడటానికి పోటెత్తారని,అయోధ్యలోని రామాలయంలో 500 సంవత్సరాల తరువాత ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నాయని రాముడు ధర్మ స్వరూపుడు సత్యనిష్ఠకూ ధర్మనిరతికీ ప్రతీక శ్రీరామ జయం సకల ప్రజల విజయం. అందుకే అన్ని కాలాల్లోనూ ఆదర్శం రామరాజ్యం. ధర్మం పక్షాన నిలబడి, ప్రజలను మరింత బలసంపన్నులను చేయాలని శ్రీ రామచంద్ర ప్రభువును వేడుకుందామని అన్నారు. శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే. సహస్ర నామ తత్తుల్యం రామనామ వరాననే. అనే మంత్రం జపాన్ని చదువుతూ తకాల జనుల చేత చదివిస్తూ శ్రీ రాముడి వ్యక్తిత్వం ప్రతీ వ్యక్తికి ఆదర్శం,శ్రీరామచంద్రుడి సద్గుణాలు సదా ఆదర్శం.

రామ నామం ఒక రక్షణ కవచం, శ్రీ రామ మంత్రం అభయ హస్తం. ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

## తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకూ...!



ఖమ్మం ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):అందరి బంధువు... ఆదుకునే ప్రభువు... భద్రాచల రామయ్య కల్యాణ మహోత్సవాన్ని అభిజిత్ లగ్నంలో కనుల పండువగా నిర్వహించారు. నేత్రపర్వంగా సాగిన ఈ తంతులో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు హాజరై నీలమేఘశ్యాముని కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను బహుకరించారు. మంగళ వాయిద్యాలు... వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ జరిగిన సీతారాముల కల్యాణ వేడుకను లక్షలాది మంది భక్తులు తిలకించి పులకించారు. ఈ కల్యాణ క్రతువును మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కూడా హాజరై వీక్షించారు.

## ఖమ్మంలో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి):లోక్సభ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే కారణంతో ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యా లయం జూనియర్ అసిస్టెంట్ హఫ్జల్ హసన్, ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఆర్.వీ.సాగర్ ఎన్నికల కోడ్కు విరుద్ధంగా వ్యవహరించారని ఫిర్యాదు అందింది. దీంతో విచారణ అనంతరం వీరిద్దరిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం...



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ ఆదిలక్ష్మి నారాయణస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి ఫణీంద్ర శర్మల వైదిక నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయ నిర్వహకులు బురుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులతో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ భూమయ్య

## నీలంపెల్లి గ్రామం లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



కొత్తగూడ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి ):శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని నీలంపల్లి గ్రామంలో సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.శ్రీ సీత రాములా కళ్యాణోత్సవంకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూర్వం నీలంపల్లి గ్రామం నిర్మాణం చేసినా కీ,,శే. నీలోజు సోమయ్య కుమారుడు హన్మకొండ జిల్లా వంగర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నీలోజు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతోపాల్గొన్నారు.ఈ కల్యాణ మహోత్సవం లో గ్రామ పెద్దలు ముసుకు మల్లయ్య, పెండ్లి మోహన్,కదుదురి కుమార్,కాగితపు సోమయ్య, మరియు కీర్తి.శే. ఆర్.యాదవ రెడ్డి కూతురు నీలం పల్లిలో హనుమాన్ గుడి కట్టించిన దాత రిటైడ్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీమతి సరోజన జితేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## జాంబాగ్ శ్రీ శ్రీ వీర హనుమాన్ మందిరం లో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ



హైదరాబాద్ ఏప్రిల్ 17 : కోటి సమీపంలో జాంబాగ్ శ్రీ శ్రీ వీర హనుమాన్ మందిరం లో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు పాల్గొన్నారు.అనంతరం దేవ స్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు శేష వస్త్రం కప్పి, తీర్థ ప్రసాదాలు అందించారు. అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందజేశారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం.

**అయ్యప్ప స్వామి దేవాలయం నర్సంపేట.**
**అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ సింగిరికొండ రాజా మాధవ్ శంకర్ గుప్తా.**





నర్సంపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ స్వామీల పంచలోహ విగ్రహంలను ఉత్సవ విగ్రహంలను బొద్దుల దివాకర్ త్రివేణి బహుకరించినారు. స్థానిక నర్సంపేట పట్టణం యందు బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బొద్దుల నాగరాజు సౌమ్య శ్రీ దంపతులు సీతమ్మవారి విగ్రహాన్ని వధువు వలె అలంకరించి స్వగృహం నుండి గానా బజానా తో వేద పండితుల మంత్రాలు చదువుతూ బయలుదేరగా శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ రజనీగుప్త ల స్వగృహం యందు శ్రీరాముల వారి విగ్రహాన్ని వరుడు వలె అలంకరణ చేసి అంగరంగ వైభవంగా వీధలలో సకల జనుల మధ్య వూరేగింపు గా వేద పండితుల మంత్ర చరణాల మధ్య వధూవరులను సమూహం భాజ భజంత్రీలతో ఊరేగింపుగా అభయాంజనేయ స్వామి దేవాలయం చేరుకోగా కళ్యాణ మండపం లో స్వామివారిని అలంకరించగా వేద పండితులు అవధాని నిశాంత్ శర్మ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ఆశేష భక్తజనుల మధ్య ఎంతో ఘనంగా కళ్యాణం ను ప్రారంభించినారు. నూతన వస్త్రాలతో దంపతులు సింగరి కొండ రజిని మాధవ శంకర్ గుప్తా దంపతులు, బొద్దుల నాగరాజు సౌమ్యశ్రీ దంపతులు పాల్గొని కన్యాదానం జిలకర బెల్లం మంగళసూత్రం తలంబ్రాలతో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. మహిళలు మంగళహారతులతో సీతారాములకి నైవేద్యం సమర్పించినారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రధాని మోడీ శ్రీరాముడి బాల రాముడి ప్రతిష్ట తో భారతదేశంలో గ్రామ గ్రామాన వీధి వీధిన నా సీతారాముల కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కోరడం మాకెంత సంతృప్తికరమిచదన్నారు. ఆలయంలో సీతారాములు లక్ష్మణ ఆంజనేయ





స్వామి పంచలోహ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చినారు. విగ్రహ దాతలు కీర్తిశేషులు బొద్దుల శేషయ్య జ్ఞాపకార్థం బహుకరించిన బొద్దుల దివాకర్ త్రివేణి, ఉదయమా నాగరాజు సౌమ్యశ్రీ కుటుంబ సభ్యులను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించినారు. రామనామం జపిస్తూ కళ్యాణం వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించినారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారం చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య గుప్తా, బాల్నే సర్వేశం, ఇరుకుల్లా వీర లింగం గుప్తా, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ గుప్తా, వజినే పెల్లి వెంకటేశ్వర్లు, శారద గుప్తా, చిలువేరు వెంకటరాజ్యం, సత్తెమ్మ, దొడ్డ వేణు, మల్యాల రాజు, భూపతి రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, అర్చకులు దేవిష్ మిశ్రా బృందం, ఆంజనేయస్వామి మాలాధార స్వాములు, ఆలయ గుమస్తా దేశి రాము, సర్వేశం, వంటశాల బిక్షపతి బృందం తదితరులు పాల్గొన్నారు.

# పైపులైన్ లీకేజీ కి మరమ్మతులు చేయరా. 20 రోజులు దాటిన పట్టించుకోని అధికారులు.

**బద్రుతండాకపోయే ప్రజలు అవస్థలు.**



ఖానాపురం ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): మండలంలోని మంగళవారిపేట గ్రామంలోని బొడ్రాయి వద్ద మంచినీటి పైపు లైన్ లీకేజీ కాగా గుంతలు తీసి బద్రుతండకు పోయే దారిపై మట్టి పోయడంతో గత 20 రోజులు కావస్తున్న నేటి వరకు మరమ్మతులు చేయకపోవడంతో బద్రుతండాకు వెళ్లే గ్రామస్తులు మరియు ఈదారి నుండి వెళ్లే గ్రామస్తులు నరకయాతన పడుతున్నామని ఇరు గ్రామాలకు చెందిన వారు గ్రామపంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే గ్రామపంచాయ అధికారులు స్పందించి బొడ్రాయి వద్ద లీకేజీ అయినా పైపును వెంటనే మరమ్మతులు చేయించి గుంతను పూడ్చివేయాలని ఇరు గ్రామాల ప్రజలు అధికారులకు తెలుపుతున్నారు. అధికారులు స్పందించకుంటే రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని వారు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈరు గ్రామల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ ర్యాంకర్ 'కుమారి సహన'కు ఘన సన్మానం



హైదరాబాద్,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): స్వయంకృషి, పట్టుదల, సహనశీలతతో కరీంనగర్ కీర్తిని ఇనుమడింపజేస్తూ యూపిఎస్సి సివిల్స్ పరీక్షలో తన సత్తా చాటి ఆల్ ఇండియా 739వ ర్యాంకు సాధించిన కుమారి సహనకు విశ్రాంత ప్రిన్సిపల్ కీర్తి పురస్కార గ్రహీత కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కరీంనగర్‌కు చెందిన దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన శ్రీమతి శ్రీ కొలనుపాక గీత, అనిల్ జయశంకర్‌ల ఏకైక పుత్రిక ఆర్థిక ఇబ్బందులను తన కఠోర శ్రమతో అధిగమించి జాతీయ స్థాయిలో 739వ ర్యాంకును స్వంతం చేసుకోవడం హర్షదాయకమని, నేటి యువతకు కుమారి సహన దారి దీపంగా నిలుస్తున్నదని కొనియాడారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు గీత, అనిల్‌లను కూడా మనస్ఫూర్తిగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.

**రామయ్యసీతమ్మవారి పెళ్లికి అశేష జనం.**
**సీతారాముల కళ్యాణంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి.**
**కళ్యాణం అనంతరం మహా అన్నదానాలు.**
**కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది, ఎంపీపీ వేములపల్లి.**



ఖానాపురం ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా కళ్యాణ ఘట్టంను ఆలయాల అర్చక స్వాములు నిర్వహిస్తుండగా ప్రజలు భక్తులు వరవశించిపోయారు. మండలంలోని రంగాపురం, ధర్మారావుపేట గ్రామాలలోని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావులు ఆయా ఆలయాలలోని సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావుఉ మాదేవి దంపతులు, హనుమాన్ విగ్రహ దాత కొనతం శ్రీనివాస్ రెడ్డిఅరుణ దంపతులు సీతమ్మవారితరపున, రామయ్యవారితరపున కళ్యాణంలో పాల్గొని కళ్యాణ ఘట్టంను అంగరంగ వైభవంగా ఆలయ అర్చకుడు శివప్రసాద్ శాస్త్రి కళ్యాణ మహోత్సవంను నిర్వహిస్తుండగా భక్తులు కనులారా వీక్షించారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా తండాలోని సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఆయా ఆలయల అర్చకులు నిర్వహించారు. అనంతరం అన్ని ఆలయాల వద్ద మహా అన్నదానం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న ఆలయాల వద్ద స్థానిక ఎస్సై సిహెచ్ రఘుపతి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఆయా కమిటీ చైర్మన్ లు బాధ్యులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు భక్తులు నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాముల వారి కళ్యాణం సందర్శించిన బిజెపి నాయకులు.

**డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి.**



నర్సంపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం లోని గాంధీనగర్ లోని రామాలయం గుడి ఆవరణలో అలాగే సాయిబాబా గుడి అవరణలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో నియోజకవర్గ నాయకులు డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, వడ్డేపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, జగన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, యువ మోర్చ పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, నియోజవర్గ ఐటీ %ు% సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి, యువ మోర్చ నియోజవర్గ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, ప్రతిక్ష సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బి జె పి కార్యవర్గం ఏర్పాటు



కుకునూర్ పల్లి 17ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):ఈరోజు కుకునూరు పల్లి మండల బీజేవైఎం అధ్యక్షులు ఈసాల నవీన్ గారు కుకునూరుపల్లి మండల బీజేవైఎం కమిటీ ,మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 21 మంది తో ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుండి రఘునందన్ రావు గారిని గెలిపించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. తప్పకుండా మెదక్లో గెలిచేది బిజెపి అని తెలిపారు . దేశంలో మళ్ళీ కాషాయ జెండా ఎగురుతుంది అని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు కలకలం

**– నైట్ వాచ్మెన్ లేకపోవడం వలన అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా ప్రభుత్వ పాఠశాల**



యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 17 వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు క్షుద్ర పూజలు నిర్వహించారు గ్రామస్తులు ఉదయం పాఠశాలలో వాకింగ్ కి వెళ్లి చూడగా ఆఫీస్ ముందు ఉన్న స్టేజి మీద పసుపు కుంకుమ నిమ్మకాయలు ఉప్పు దారం ఉండ ఒత్తులు ఆకుమండలు చల్లడం గమనించారు వెంటనే స్థానిక ప్రజా ప్రతినిధులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు స్కూలు కి నైట్ వాచ్మెన్ లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నది అని వెంటనే నైట్ వాచ్మెన్ పెట్టాలని కోరారు.

# మున్నూరు కాపు సంఘం సేవలు అభినందనీయం

**– సీతారామ కళ్యాణ ఉత్సవ సమితి**
**–మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తీగల సుభాష్ కు సన్మానం**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) శ్రీ సీతారామస్వామి కళ్యాణం మహోత్సవం సందర్భంగా మున్నూరు కాపు సంఘం సేవలను గుర్తిస్తూ బుధవారం ఆ సంఘంతాలూకా అధ్యక్షుడు తీగల సుభాష్ ను సీతారామ స్వామి కళ్యాణ ఉత్సవ కమిటీ బాధ్యులు మేమెంటో తో సన్మానించారు. సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని నాగర్ కర్నూల్ తాలూకా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సుమారు 5000 మందికి దేవాలయం సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాములవారి కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను ఉత్సవ కమిటీ బాధ్యులు హకీం సుదర్శన్, ఆకారపు విశ్వనాథ%శీ%, బిల్ల కంటి హరిబాబులు మున్నూరు కాపు సంఘం బాధ్యులకు మెమెంటోలు అందించి అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న మున్నూరు కాపు సంఘాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం కార్యదర్శి పాలమూరు సతీష్, కోశాధికారి తీగల జగదీష్ కమిటీ సభ్యులు కానాపురం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణోత్సవం...

**ముఖ్య అతిథులు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తంగిరాల మాధవి దేవి, హనుమంత్ రెడ్డి దంపతులు...**
**నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, సరిత దంపతులు..**
**హాజరైన ఎమ్మెల్సీ కే. దామోదర్ రెడ్డి..**
**మున్నూరు కాపు సంఘం వారిచే భక్తులకు అన్నప్రసాద పంపిణీ**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కందాడ వరదరాజన్ అయ్యంగార్ వేద పండిత అర్చక బృందం వారిచే ఆలయంలో ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించి కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. మొదటగా విశ్వక్సేన ఆరాధన,పుణ్యా వాచనం, కన్యాదానం, జిలకర బెల్లం మహోత్సవం, యజ్ఞోపవీత ధారణ, కంకణ ధారణ, మాంగల్య ధారణ, అక్షితరోపణం, పుష్పోత్సవం, మలామర్పిడి, వరణా వాహిని,తలంబ్రాలు,మహా మంగళ హారతి వేద ఆశీర్వచనం కైంకర్యాలు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కుచ్ కుల్లా రాజేష్ రెడ్డి దంపతులు, హైకోర్టు న్యాయమూర్తి తంగిరాల మాధవి దేవి హనుమంత్ రెడ్డి దంపతులు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.నాగర్ కర్నూలు మున్నూరు కాపు సంఘం వారిచే అన్నప్రసాద వితరణ పాల్గొన్న భక్తులందరికీ చేశారు.బిజెపి శాఖ వారు లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. ఆర్యవైశ్య ,వివిధ స్వచ్ఛంద సంస్థల వారు పండ్లు,మజ్జిగ, త్రాగునీరు,భక్తులకు ప్రత్యేక శిబిరారంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేద పండిత అర్చక బృందం సభ్యులు కందాడై శ్రీనివాసచార్యులు, చక్రవర్తి శ్రీనివాసచార్యులు,
అజయ్ కుమార్,వి.వరుణ్, తిరువెంగళం చార్యులు, మధుకర్,కందాడై వెంకటరమన్ కందాడై వేణుగోపాల్, శ్రీనివాసచారి,రామాలయ నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు,అర్థం రవీందర్,భజన మండలి సభ్యులు,కోలాట సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు హరిబాబు,గణేష్ బృంద సభ్యులు హకీమ్ సుదర్శన్,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,మహిళా సభ్యులు, సత్యసాయి కమిటీ సభ్యులు,పోలీస్ శాఖ,వివిధ ప్రాంతాల భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం



శాయంపేట: ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీ రామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం హన్మకొండ జిల్లా, శాయంపేట మండలం సూర్యనాయక్ తండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని సూర్య యూత్ అధ్యక్షుడు లింగు నాయక్ అన్నారు. హనుమాన్ గుడి ఆవరణలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహా అన్నదాన కర్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి రెడ్డి నాయక్,అజ్మీరా దూదా,రఘు,బానోతు రాజు,మాలోతు భాష, సుధాకర్,సునీల్,వినోద్, సూర్యాయూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రవీందర్ కుటుంబానికి అండగా ఉంటాం

**-ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



శాయంపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): గుండెపోటుతో మృతి చెందిన కొప్పుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఉద్యమకారుడు జలుగూరి రవీందర్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి అన్నారు. మంగళవారం కొప్పులలో రవీందర్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు బగ్గి రమేష్, రవీందర్, అరికిల్ల విజయ్, బేరుగు రాకేష్, పొడిశెట్టి గణేష్ కొమ్ముల శివ, ఎస్కే గౌస్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో పలు ఆలయాల సందర్శన



ఖమ్మం ఏప్రిల్ 17( వుదయం ప్రతినిధి):రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీరామ నవమి సందర్భంగా లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఖమ్మం నగరంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధులతో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మొట్టమొదట వారు బురహాన్ పురంలోని శ్రీభక్తాంజనేయ ఆలయాన్ని సందర్శించి సీతారాముల కళ్యాణాన్ని తిలకించి కొబ్బరికాయ కొట్టి అర్చకుల నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆ తర్వాత ఎన్ఎస్పీ క్యాంపులో కొలువైన సీతారామాంజనేయ స్వామి ఆలయ సందర్శించి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందిరానగర్ సీతారామచంద్ర స్వామి పర్ణశాలలో కళ్యాణోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అటు తర్వాత ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ మధులు తెలుగుదేశం కార్యాలయం పక్కన ఉన్న సీతారామాంజనేయ స్వామి,ఇల్లందు క్రాస్ రోడ్స్ లక్కారం చెర్వు సమీపాన ఉన్న పవనసుత జలాంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు,అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆ తర్వాత వారు గాంధీ చౌక్ లో ప్రముఖ వ్యాపారవేత్త,వరప్రధాత షిర్డీ సాయి మందిర్ ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలకు హాజరయ్యారు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు పలుకుతుండగా వెంకటేశ్వరరావు వారిని శాలువాలతో సత్కరించారు, మిఠాయి తినిపించారు.ఆ తర్వాత కాల్వొడ్డులో నెలకొన్న గుంటి మల్లేశ్వర స్వామిని ఎంపీలు వద్దిరాజు, నామ, ఎమ్మెల్సీ తాతా మధులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారి వెంట తాళ్లూరి జీవన్ కుమార్, శీలం శెట్టి వీరభద్రం తదితర ప్రముఖులు ఉన్నారు.

# తాజ్పూర్ గ్రామంలో ఘనంగా సీత రాముల వారి కళ్యాణ మహోత్సవం



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): శ్రీరామనవమి సందర్భంగా సీత రాములవారి కళ్యాణము భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ మరియు వరిగంటి ఉర్మిళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాములవారికి తలంబ్రాలు తో సీతారాముల వారి దివ్య కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులు గ్రామస్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ మరియు మాజీ సర్పంచ్ వరిగంటి నాగయ్య వార్డు సభ్యులు గంజి సందీప్ రాంపల్లి అరుణ్ కుమార్ వరిగంటి బాలయ్య ఓరిగంటి వెంకటేష్, బీట్కూరి రాములు, బీట్కూరి లక్ష్మణ్ బీట్కూరి రమేష్ ర్యాకల నరసింహ దేవునూరి భాస్కర్ రాంపల్లి అనిల్ బిట్కూరి బిక్షపతి వరిగంటి హరికృష్ణ ఓరిగంటి ప్రవీణ్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. రాములవారి ని ప్రతి ఒక్కరు దర్శించుకోవడం జరిగింది

# కొండపైన శివాలయంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు





యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రం కొండపైన అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారామ హనుమత్ మూల మంత్ర జపములు దశ శాంతి లాంచసూక్త పారాయణలతో అభిషేకాలు ఆధ్యాత్మ రామాయణ పారాయణం అష్టోత్తర శతనామార్చనలు శ్రీ స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు ఆలయ సిద్ధాంతి ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ భాస్కర్ రావ్ ఆధ్వర్యంలో ,చైర్మన్ నరసింహమూర్తి ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు. సాయంత్రం నివేదన నీరాజన మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

# శ్రీ కోదండ రామాలయంలో శ్రీ రాములోరి కళ్యాణం.



నర్సంపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): శ్రీ కోదండ రామాలయంలో అర్చకులు. రామాచార్యులు, శ్రీఖర్, రంగనాధ్ స్వామి కోటయ్య ఆలయ ధర్మ కర్త పాపరావు పద్మ దంపతులు శ్రీ కొదండ రామాలయంలో ఘనంగా శ్రీ సీతారమ చంద్ర స్వామి వారి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. భక్తులతో ధర్మ పాలన చెయ్యాలని క్రమ శిక్షణతో ఉండాలని శ్రీ రామ చంద్రుడు ధర్మ పాలన చేశాడు. సీతమ్మ వారు శ్రీరాముడు మానవ జన్మలో ఎన్నో కష్టాలు అవలోకగా అనుభవించి మనకి ఒక సందేశాన్ని ఇచ్చిన శ్రీ మన్నారాయన అవతార మూర్తి అని రంగనాధ్ స్వామి ఆర్చకులు ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు. అనంతరం వచ్చిన భక్తులు అందరూ స్వామి వార్ల పై తలంబ్రాలు వేసి తీర్థ ప్రసాధాలు అందించి భక్తులను ఆశీర్వచనాలు అందించారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థి మృతి బాధాకరం

**- ప్రిన్సిపాల్ తో పాటు బాధ్యులందరిని విధుల నుండి తొలగించి వేయాలి -హాస్టళ్లను నరక కూపాలుగా మార్చకండి... ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా**



యాదాద్రి భువనగిరి / ఆలేరు ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): భువనగిరి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి మరణం బాధాకరమని, మానవత్వానికే తీరని కలంకమని , ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. బుధవారం ఆయన ఆలేరు లో మాట్లాడుతూ 72 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో పేద పిల్లలు, విద్యకే కాదు, సరైన ఆహారానికి నోచుకోకపోవడం అమానవీయమన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న ఆరవ తరగతి విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్, హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అస్వస్థతకు గురయ్యారని, సకాలంలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందక అకాల మరణం చెంది, కన్నవారికి కడుపు కోత మిగిల్చారన్నారు. బాధ్యులను గుర్తించి, విధుల నుండి తొలగించి వేయాలన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘోరాలు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత్ తల్లిదండ్రులకు ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలని, ఆ గురుకులంలో చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉన్నతాధికారులు పూర్తి భరోసా కల్పించాలన్నారు.

# కమనీయం,కనుల రమణీయంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం....





రామకృష్ణాపూర్, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.సీతారాముల వివాహ మహోత్సవానికి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు, మందమర్రి ఏరియా జిఎం మనోహర్ దంపతులు హాజరై సీతారాముల ఆశీర్వాదం పొందారు. పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సీతారాముల కళ్యాణంనకు హాజరయ్యారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ విజయ గణపతి ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీల సభ్యులు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భారీ కూలర్లు,మంచినీటి సౌకర్యం, మజ్జిగ పంపిణీ, భక్తుల దర్శనార్థం క్యూ లైన్ లు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ ఎస్సై రాజశేఖర్ ఆలయాల సమీపంలోభారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణం అనంతరం ఆలయాలలో మహా అన్న సమారాధన కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సీతారాముల కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# బోడుప్పల్ సూరజ్ నగర్ ,బొల్లిగూడెం,వెంకటరెడ్డి నగర్ చౌరస్తా చలివేంద్రాల ఏర్పాటు

**బోడుప్పల్ సూరజ్ నగర్ ,బొల్లిగూడెం,వెంకటరెడ్డి నగర్ చౌరస్తా చలివేంద్రాల ఏర్పాటు సామాజిక సేవా కార్యక్రమంలో ఆదర్శంగా నిలుస్తున్న సిగురు రేణుక రవికుమార్**





హైదరాబాద్ ఏప్రిల్ 17 : "మానవసేవే మాధవ సేవ''గా భావించి సామాజిక బాధ్యతగా సిగురు రేణుక రవికుమార్ బోడుప్పల్ సూరజ్ నగర్ ,బొల్లిగూడెం,వెంకటరెడ్డి నగర్ చౌరస్తా చలివేంద్రాల ఏర్పాటు చేసి నిత్యం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా సిగురు రేణుక రవికుమార్ మాట్లాడుతూ మండు వేసవిలో 15వ డివిజన్ ప్రజలదాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. 2016 సంవత్సరం నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం తమ సొంత నిధులతో ఎండాకాలంలో బాటసారుల, వాహనదారుల దాహార్తిని తీర్చటం కోసం సూరజ్ నగర్ కమాన్,బొల్లిగూడెం చౌరస్తా, వెంకటరెడ్డి నగర్ చౌరస్తా,తదితర ప్రాంతాలలో ప్రజలందరి సహకారముతో చలివేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.ప్రజలందరూ ఎండాకాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రేణుక %-%రవికుమార్,సూరజ్ నగర్ గౌరవ అధ్యక్షులు శంకర్ , అంజయ్య ఎన్క్లేవ్ ప్రెసిడెంట్ నాగరాజు, డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆరోగ్య మేరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాపాజీ, హరినాథ్ గౌడ్, తాలూకా శతృఘ్ను, గణేష్ గౌడ్, వివిఎస్ఎన్ చారి, వెంకట్ నర్సు, బాబు రాజ్, బెజ్జం నాగేశ్వర్ రావు, సుధీర్ రవీందర్, మండల రవీందర్ , ఆర్.రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, ధయాకర్ రెడ్డి , మహేష్ మైధారి, రాజేంద్ర ప్రసాద్, విధుర్, విజయ్ తదితరులు...పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారామ కళ్యాణం..

**- భక్తులతో కిటకిటలాడిన**
**-ఆలయ ప్రాంగణం.**



ఊరుకొండ ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): ఊరుకొండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఊరుకొండ పేట, ముచ్చర్లపల్లి, రామ్ రెడ్డి పల్లి, జగబోయినపల్లి, బొమ్మరాజు పల్లి, రాచాలపల్లి, మాదారం, గుడిగాని పల్లి,
జకినాలపల్లి, నర్సంపల్లి, తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరుపుకు న్నారు. బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఉరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అర్చకుల మంత్రోచ్చ రణల మధ్య భక్తులు రామనామ స్మరణ చేస్తూ శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణం ఉత్సవానికి పరిసర గ్రామాల నుండి కాకుండా.. సుదూర ప్రాంతాల నుండి.. ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు.మాజీ ఉత్సవకమిటీసభ్యులు.ఆలయ సిబ్బంది.ఆంజనేయ స్వామి భక్తులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సైనికుడు కుచేలుడు కు ఘన సన్మానం

**సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**






వెల్దండ ఏప్రిల్ 17 (వుద యం ప్రతినిధి) దేశ రక్షణలో భాగంగా ఆర్మీలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందిన మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన మెరుగు కుచేలుడు కు బుధవారం మండల సైనిక సంక్షేమ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎ నుముల తిరుపతి రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని కుచేలుడు నీ శాలువాలు పూలమాలతో సన్మానించి అభినందించారు దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సంజీవ యాదవ్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శ్రీనివాసరాజ్, మల్లేష్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, పదవి విరమణ పొందిన ఆర్మీ ఉద్యోగులు పురుషోత్తం, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్, తిరుపతి, ఆంజనేయులు, గణేష్, ఎండి రావూఫ్ తదితరులు పాల్గొన్నారు

# కొండ గడప గ్రామంలో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

**- పట్టువస్త్రాలు సమర్పించిన గ్రీన్ లైన్ యు పి వి సి విండోస్ అండ్ డోర్స్ అధినేత్రి కరుణ మల్లేష్ దంపతులు**



యాదాద్రి భువనగిరి /,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): మోత్కూరు మండలం లోని కొండ గడప గ్రామంలో హనుమాన్ టెంపుల్ లో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ వేడుకలకు గ్రీన్ లైన్ యు పి వి సి విండోస్ అండ్ డోర్స్ అధినేత్రి కరుణ మల్లేష్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆ సీతా రాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ కొండగడప గ్రామ ప్రజల మీద ఉండాలని ప్రత్యక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ నర్సింహరెడ్డి, కృష్ణమూర్తి, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని కానులారా వీక్షించి, స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# పేటలో వైభవంగా సీతారాముల కళ్యాణం



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 17( వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా కేంద్రంలోని రామాలయంలో, మూలహనుమాన్ దేవాలయం దగ్గర హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాముని జన్మ నక్షత్రం ప్రకారం 3గంటలపాటు శ్రీపతి రఘు ప్రేమ్ జ్యోషి మంత్రోచ్ఛారణలతో మేళా తాళలతో భజన సంకీర్తనలతో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు విశేష పంచామృతాభిషేకం, నైవేద్యం ,మహమంగళ హారతి అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు మూల హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపు చేజారదు గెలుపు - వంగవీటి రాధా.

## - పదవుల కోసం కాదు, ప్రజల కోసం పుట్టిన వంగవీటి కుటుంబం. పులి వర్తి నాని.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): వంగవీటి కుటుంబం పదవుల కోసం పుట్టలేదని ప్రజల కోసం పుట్టిందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. బుధవారం చంద్రగిరి మండలం, తొండవాడలో ఓ ప్రైవేట్ కళ్యాణ మంటపంలో వులివర్తి నాని ఆధ్వర్యంలో బలిజ కుటుంబ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కాపు ఉద్యమ నేత వంగవీటి రంగా తనయుడు వంగవీటి రాధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నేతలు వారిని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం సి.మల్లవరం జంక్షన్ నుంచి తొండవాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సభను ఉద్దేశించి పులివర్తి నాని ప్రసంగించారు. బలిజలు ఆత్మీయ సమావేశం విచ్చేసిన వంగవీటి రాధ కు ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ వంగవీటి రంగా ఓ కులానికి, వర్గానికి చెందిన వ్యక్తి కాదని కీర్తించారు. నిరంతరం బడుగు బలహీన పీడిత వర్గాల తరపున పోరాటం చేస్తూ ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన తనయుడు రాధ నా బైక్ పై రావడం నా జీవితంలో మరచిపోలేని సందర్భం అన్నారు. రాధకు టీడీపీ టిక్కెట్ ఇవ్వలేదని ఆరోపిస్తున్న వైసీపీ నేతలకు ధీటుగా సమాధానం చెప్పాలి పులివర్తి నాని రాధ వద్దన్నారని, ప్రజలు బాగుండాలని రంగా బాటలో పయనిస్తానని చెప్పినట్లు తెలిపారు. పదవులు ఎవరు వద్దు అన్నారు కానీ, ప్రజల కోసం ఆ కుటుంబం చేస్తున్న త్యాగం చిరస్మరణీయమన్నారు. టీడీపీ జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి గా నిలబడుతున్నా, అందరికీ సమ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు గా అన్ని వర్గాలకు పదవులు ఇచ్చానని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలిచిన తర్వాత బలిజ, ఇతర ఏ కులాలకు పదవులు ఇవ్వలేదు ఆయన కుటుంబ సభ్యుల కు మాత్రం పదవులు కట్టబెట్టారని విమర్శలు గుప్పించారు. చంద్రగిరిలో టీడీపీ గెలిచి 20 సంవత్సరాల అవుతుంది. చివరగా నారా రామ్మూర్తి నాయుడు గెలిచారని ఈసారి చరిత్ర తిరగరాయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

# వైభవోపేతంగా సీతారాముల కళ్యాణోత్సవం





వెల్దండ ఏప్రిల్ 17 (వుద యం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన సీతారాముల ఆలయంలో మిరియాల రాజయ్య మరియు బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో పూరి చిన్న బాలరాజ్,, చొక్కనపల్లి లో వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం ఉత్సవానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , చింతం కృష్ణయ్య, వావిళ్ళ సంజీవ కుమార్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్ యాదగిరి,, క్యా సారపు వెంకటయ్య,,, ఎర్ర శీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్,, మల్లేష్ ముదిరాజ్ తోపాటు పలువురు నాయకులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు ముఖ్య అతిథి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు

# ప్రగతినగర్ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి ),శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లోని శ్రీ పట్టాభి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రగతి నగర్ ఆలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, మహిళలు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



కోమురం భీమ్ అసిఫాబాద్, ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కాపల్లి , రామలయంలో బుధవారం రోజున , శ్రీరామ నవమి సందర్భంగా, సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాముల వారికి పట్టువస్త్రాలను రాచర్ల. కృష్ణ దంపతులు, సమర్పించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొన్న చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరమ్ వ్యవస్థాపకులు మహాదేవ్ ప్రసాద్ రాజు



మేడిపల్లి ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): ఉప్పల్ పరిధిలోని బీరప్ప గడ్డ లోగల శ్రీ సీతారాముల స్వామి వారిని బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరమ్ వ్యవస్థాపకులు మహాదేవ్ ప్రసాద్ రాజు ముఖ్య అతిథిగా హాజరై శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహాదేవ్ ప్రసాద్ రాజు ని శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రెసిడెంట్ ఆగం రెడ్డి, గవ్వల సంతోష్, మల్లేష్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రియాసత్ నగర్ లో ఎమ్మెల్యే పర్యటన

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని రియాసత్ నగర్ డివిజన్లో స్థానిక ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మజ్లీస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సలీం బేగ్, ఆజం షరీఫ్, ఫహద్ బిన్ అబ్దాద్, రహెమాన్, వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా దంపతులు.



నర్సంపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): ఆర్యవైశ్య యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా దంపతులు పట్టణంలోని రాముల వారి కళ్యాణం లో పాల్గొని స్వామివారికి దేశం బాగుండాలని దేశంలో ప్రజలందరూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని వేడుకొన్నారు. తదుపరి వారు మాట్లాడుతూ భారతదేశం హిందూ ప్రజలు 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రామాలయం కలని భారత ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చిన వేళ భారతీయులందరూ మోడీకి కృతజ్ఞులై ఉండాలన్నారు. దేశం బాగుండాలంటే నాయకత్వం బాగుండాలని నాయకత్వం బలంగా ఉన్నప్పుడే దేశ ప్రయోజనాలు బాగుంటాయని ప్రజలందరూ బాగుంటారని అవినీతి రహిత పాలన అందించిన మోడీకి 145 కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన మోడీకి మరొక మారు కృతజ్ఞతలు తెలిపారు. రామరాజ్యం మోడీతో మాత్రం సాధ్యమన్నారు. మనం మోడీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు.

## రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో కన్నుల పండగ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం...



రంగా రెడ్డి ఏప్రిల్ 17 : రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అనంతగిరి అనంత చారి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనులు పండగ జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణం రామనామంతో మారుమోగింది.అనంతరం భక్తులు వడపప్పు, పానకం అన్న ప్రసాదం మహా నైవేద్యం స్వీకరించడం జరిగింది.

# పెరుగుతున్న ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 17( వుదయం ప్రతినిధి)రాబోయే మూడు రోజులపాటు ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. 19 వరకు వారం రోజులపాటు ఉష్ణోగ్రత అధికంగా నమోదు కనున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణా అంతటా ప్రత్యేకించి నారాయణపేట జిల్లాలో కూడా పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని రాబోయే రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రత క్రమంగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందనీ తెలిపారు. ఈనెల20 నుండి 23 వరకు తెలంగాణలో ప్రత్యేకించి నారాయణపేట జిల్లాలో కూడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. హీట్ వేవ్ రిస్క్ ఎల్లో అలర్ట్గా వర్గీకరించబడింది అన్నారు. ఉష్ణోగ్రత మితంగా ఉంటుంది అని, సాధారణ ప్రజలు వేడిని తట్టుకోగలరు కానీ ఈ వేడిగాలులు శిశువులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఆరోగ్యపరమైన ఆందోళన కలిగిస్తాయి అని సూచించారు.హీట్ వేవ్ ఎఫెక్ట్ను తగ్గించేందుకు పలు సూచనలు అందజేశారు. వేడికి గురికాకుండా ఉండాలని,తక్కువ బరువు, లేత రంగు, వదులుగా, కాటన్ దుస్తులను ధరించాలని, గుడ్డ లేదా టోపీ లేదా గొడుగు ఉపయోగించి తలను కప్పుకోవాలని, దాహం వేయనప్పటికీ తగినంత నీరు తాగడం వల్ల నిర్జలీకరణాన్ని నివారించవచ్చని, హైడ్రేటెడ్ గా ఉండటానికి ఓ ఆర్ ఎస్, మజ్జిగ, నిమ్మ నీరు, లస్సీ వంటి ఇంటిలో తయారు చేసిన పానీయాలను సేవించాలన్నారు.రాబోయే రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా, పండించిన వరిని రక్షించుకోవడానికి రైతులు తగిన చర్యలు పాటించాలి

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

యాకత్పురా,,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం. ధనంజయ(53) ఉప్పుగూడ- ఫలక్ నూమా రైల్వే స్టేషన్ మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చలివేంద్రంలో పచ్చడి పంపిణీ



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 17( వుదయం ప్రతినిధి) బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేసిన పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి, జై భవాని ఫ్రూట్ మర్చంట్ యజమాని చందు సింగ్ బుధవారం పచ్చడి పంపిణీ చేశారు. తన తండ్రి కీ.శే. శివ సింగ్ జ్ఞాపకార్థం గత తొమ్మిది సంవత్సరాలుగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఆర్టీసీ డిఎం లక్ష్మిసుధ, పట్టణ ఎస్ఐ వెంకటేశ్వర్లు పచ్చడి పంపిణీ ప్రారంభించి చల్లటి ఫిల్టర్ నీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవికాలం వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వస్తున్న బాటసారులు, వాహనదారులు, ప్రయాణికులకు దప్పిక తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. సొంత డబ్బులతో బిస్లరీ కూల్ వాటర్ ను అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. నీటిని వృధా చేయకుండా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలియజేశారు. ఎండాకాలంలో పక్షులను రక్షించేందుకు ప్రతి ఒక్కరు తమ ఇంటిదగ్గర నీటిని ఉంచి ఆదుకోవాలని అన్నారు. ఇటీవల మజ్జిగ, నిమ్మరసం అందించిన చందు సింగ్ శ్రీరామ నవమి సందర్భంగా పచ్చడి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, ఆర్టీసీ ఎం ఎఫ్ చందు నాయక్, రాజేష్ కుమార్, రాజశేఖర్ పాల్గొన్నార

# 2వ భద్రాద్రి నష్కల్ లోఘనంగా సీతారాముల కళ్యాణం.





ధర్మసాగర్ ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): పూర్వపు వరంగల్ జిల్లా ప్రస్తుత జనగామ జిల్లా చిల్పూరు మండలం నష్కల్ గ్రామంలో కాకతీయులు నిర్మించినటువంటి అతి పురాతన రామాలయం అందులో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీరాముడికి తరతరాలుగా నేటి శ్రీరామనవమితో 8 వ వంశం ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల సింగరాచార్యులు, ఆరుట్ల శేషాచార్యులు, ఆరుట్ల రామ్ వరుణ్ కుమార్ ఆచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కోరుకొప్పుల హరికిషన్ గౌడ్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింగరాచార్యులు మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితం శ్రీ రాముడు కనిగిరి నుండి భద్రాచలం వెళుతున్న క్రమంలో నష్కల్ గ్రామంలో సేద తీరాడని, తానే స్వయంభుగా ఈ గ్రామంలో వెలసిన కారణముగా నాటి నుండి నేటి వరకు భద్రాచలంలో ఎంత గొప్పగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారో అలాగే నష్కల్ గ్రామంలో కూడా ప్రతి శ్రీరామనవమికి సీతారాముల కళ్యాణం అత్యంత గొప్పగా నిర్వహించబడుతుందని, ఈ గ్రామంలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు గుర్తింపుగా నష్కల్ గ్రామం రెండవ భద్రాచలంగాపిలువబడుతుందని అన్నారు. కేవలం భక్తులు ఇచ్చే చందాలతో మాత్రమే ఆలయ అభివృద్ధి శ్రీరామనవమి వంటి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఆ శ్రీరాముడి ఆశీస్సులు అందరికీ గ్రామ ప్రజలకు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నష్కల్ వంగాలపల్లి ఆలయ కమిటీ సభ్యులు, మంద పూరి కొమురయ్య, శాతబోయిన ఎల్లయ్య,రంగు రాజు,మోడెం శేఖర్, గాదె రవి, పాశం రాజమ్మ, ఎంపిటిసి పాశం శిరీష సురేష్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



జన్నారం,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో గల రామాలయాలలో శ్రీరామనవమి వేడుకలు ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున శ్రీరామనవమి పురస్కరించుకొని పొనకల్,రేండ్లగూడ,తిమ్మాపూర్, మురిమడుగు,తపాలాపూర్ గ్రామాలలో గల రామాలయాలలో శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ వేడుకలు వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయంలో ఉన్న శ్రీ సీతారాములు,లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి మూల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వాటిని కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను చేసి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కథలాపూర్ మండలం చింతకుంట భూషణరావుపేట కథలాపూర్ పోసానిపేట దూలూరు అంబర్పేట గ్రామాల్లో నిర్వహించిన అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ సీతారాముల పరిణయ మహోత్సవం

## -స్వామివారి దివ్య మంగళరూపాన్ని తిలకించి పులకించిన భక్తజనం
## -శ్రీరామనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు










ధర్మపురి ఏప్రిల్ 17(వుదయం విలేకరి): శ్రీరామనవమి పురస్కరించుకుని బుధవారం ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తిమ్మాపూర్, దొంతపూర్, జైనా, రాజారం, శాలపెల్లి,గండి,తీగల ధర్మారం, ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ కాలనిలలో,గోదావరి నది వద్ద శ్రీ సీత రాముల దేవాల యంలో కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి అశేష భక్తజనం తరలిరాగా,రామ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహించిన రాములోరి కల్యాణానికి ఈఓ సంకటాల.శ్రీనివాన్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించగా ప్రధాన అర్చకులు నంబి. శ్రీనివాసచార్యు లు,వేద పండితులు బొజ్జా రవేష్ శర్మ,బొజ్జా సంతోష్,నెరేళ్ల.శ్రీనివాస చార్యులు,నంబి మూర్తి,అశ్విన్, వేద మంత్రోచ్చారణల మధ్య శేషాప్ప కళావేదిక పై ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శాస్త్రోక్తంగా కల్యాణాన్ని నిర్వహిం చారు.శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ దేవాలయమైన గోదావరి నది వద్ద శ్రీ సీతారాముల దేవాలయంలో స్వామివారి కల్యాణానికి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం తరపున ఈఓసంకటాల.శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ అల్వాల్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వవిలాల. తిరుపతి,ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసాచార్యులు,వేద పండితులు పాలేపు.ప్రవీణ్ కుమార్ శర్మ పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించగా అర్చకులు మధు. శంకర్ శర్మ,మధు.రామశర్మ, తాదూరి.బలరాం శర్మ,బలిజపెల్లి. ప్రసాద్,తాడూరి.రఘునాథ్ శర్మ లస్వామివారికల్యాణాన్నినిర్వహించారు.తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణానికి ఈఓ శ్రీనివాస్, సూపరిండెంట్ కిరణ్ దంపతులు శ్రీ సీత రామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలుసమర్పించగాఅర్చకులు,నెరేళ్లవిజయ్,నెరేళ్ల మోహన్,నెరేళ్ల వంశీ,చక్రపాణి.కిరణ్,బొజ్జా.రాజ్ గోపాల్, ఒద్దిపర్తి. కల్యాణ్ మంత్రో చ్చారణల మధ్య,భక్తుల జయ జయ ద్వానాల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజల అనంతరం కల్యాణాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంత రం అర్చకులు స్వామివారి శేషవ స్త్రం,ప్రసాదం,చిత్రపటం ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తిమ్మాపూర్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు.పలు ఆలయా ల్లో అర్చకులు స్వామివారి కల్యా ణం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించి పులకించారు.శ్రీ సీతారాముల కల్యాణానికి భక్తుల సౌకర్యార్థం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు.రవీందర్, కౌన్సిలర్ జక్కు.పద్మ గాంధీ,నంది, అంబేత్కర్ చౌక్ నుండి శ్రీలక్ష్మీ నరసింహా కాలనీ వరకు ఉచిత వాహన సౌకర్యం కల్పించారు.లోక కళ్యాణార్థం నిర్వహించే స్వామి వారి కల్యాణం తిలకిస్తే కలిగే ప్రయోజనాలు గురించి వేద పండితులు వివరించారు.కల్యా ణం అనంతరం విచ్చేసిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం వేళలో స్వామి వారి ఉత్సవమూర్తులను రథాలపై ఆశీనులనుచేసిపురవీధుల్లోఊరేగించారు.ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరుగకుండా సీఐ రాం నరసింహారెడ్డి నేతృత్వంలో ఎస్సై ఉదయ్ కుమార్ బందోబస్తు ఏర్పా ట్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నంఘునబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుములలక్ష్మణ్,సింహారాజు.ప్రసాద్,సుముఖ్,సాయిని.శ్రీనివాన్ దంపతులు,సిపతి.సత్యనా రాయణ,బాధినేని.రాజేందర్,దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## డోర్నకల్ బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ మల్లం అనిల్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): . డోర్నకల్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వేం నరేందర్ రెడ్డి భరత్ చందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి రంగంలో ముందంజలో ఉ ఒదన్నారు తెలంగాణ పేదవాడికి ఆకలి తీర్చే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాద శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి గొర్ల సత్తిరెడ్డి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం తాళ్లూరి హనుమ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ రామకోటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా సీతారామ కళ్యాణం..

- భక్తులతో కిటకిటలాడిన
-ఆలయ ప్రాంగణం.



ఊరుకొండ ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామం ఊరుకొండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఊరుకొండ పేట, ముచ్చర్లపల్లి, రామ్ రెడ్డి పల్లి, జగబోయినపల్లి, బొమ్మరాజు పల్లి, రాచాలపల్లి, మాదారం, గుడిగాని పల్లి, జకినాలపల్లి, నర్సంపల్లి, తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరుపుకు న్నారు. బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఉరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అర్చకుల మంత్రోచ్చ రణల మధ్య భక్తులు రామనామ స్మరణ చేస్తూ శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణం ఉత్సవానికి పరిసర గ్రామాల నుండి కాకుండా.. సుదూర ప్రాంతాల నుండి.. ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో పాలకమండలి నభ్యులు.మాజీ ఉత్సవకమిటీసభ్యులు.ఆలయ సిబ్బంది.ఆంజనేయ స్వామి భక్తులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు ఒడిబియ్యం సమర్పణ...



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి అయ్యప్ప ఆలయ పక్షాన పట్టు వస్త్రాలు ఒడిబియ్యం నమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు చిదురాల నారాయణ గురు స్వామి ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎంసి లో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు...





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి ),శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో శ్రీ సీతా రాములు కల్యాణ వేడుకలు శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి దంపతులు నిజాంపేట్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ సీతా రాముల వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. నిజాంపేట్ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, వారి కుమారుడు యువ నాయకులు కొలన్ అభిషేక్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఏసిపి శ్రీనివాస్ రావు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు హాజరైన జాన్సన్ నాయక్



జన్నారం,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) జన్నారం మండలంలోని గ్రామాలలో గల రామాలయాలలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని రామాలయం తో పాటు, తపాలాపూర్,మురిమడుగు,తిమ్మాపూర్ గ్రామాలలో గల రామాలయాలను సందర్శించారు.అనంతరం ఆయా రామాలయాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,పొన్కల్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ లు జక్కు భూమేష్,జాడి గంగాధర్,నాయకులు ఫజల్ ఖాన్,విజయ ధర్మ, రాజేశ్వర్ మండల బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం...

### -శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిన బయ్యారం..




బయ్యారం ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలంలో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.భక్తులతో శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.బయ్యారం రామాలయ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు, సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగాజరిగింది.మంగళవాయిద్యాలు,వేదమంత్రోచ్చరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య బుధవారం నవమి తిథి, పునర్వసు నక్షత్రం , మిధున లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలోస్వామివారు మాంగల్య ధారణ చేశారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. సీతారాముల కళ్యాణం కొత్తగా ఏర్పడిన ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది.

## గుండాలలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): గుండాల మండలంలో శ్రీరామనవమి శోభయాత్ర సంతరించుకున్నది శ్రీ సీతారాముల కల్యాణోత్సవం కనుల పండగ జరిగినది ముహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తల కట్టడంతో కళ్యాణ కాంతువు పూర్తయినది గుండాల మండలంలోని రాములవారి కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది ఉదయం రామాలయంలో రాములవారిని ఊరేగింపుకు ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా రాములవారి కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు సీతారాముల కల్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయము సీతారాములను డప్పు వాయిద్యాలతో వాడవాడకి ఊరేగింపుగా తీసుకొచ్చారు 11 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికలు జిలకర్ర బెల్లం పెట్టారు ఆపై సీతమ్మ మెడలో రామయ్య మంగళ్యాధారణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఇలా ఐతే వెళ్లేదెలా..!

- ఇరుకు రోడ్డుపైనే తోపుడు బండ్లు, చిరువ్యాపారాలు
- పట్టించుకోని అధికారులు





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): అసలే ఇరుకు దారి అందున రోడ్డుపైనే తోపుడు బండ్లు,చిరు వ్యాపారుల దుకాణ సముదాయాలు దీంతో ఆ దారి గుండా వెళ్లేవారు నరకయాతన పడుతున్నారు.ప్రజల రవాణ కోసం ప్రజలు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పట్టణాల్లో అంతర్గత రహదారులు వేయటం జరుగుతుంది.అయితే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్డు చాపల మార్కెట్ రోడ్డు అసలే ఇరుకుగా ఉండటంతో వాహనదారులు ఎలాగోలా రాకపోకలు సాగిస్తున్నారు.దీనికి తోడు ఇరువైపులా చిరువ్యాపారులు తమ దుకాణాలు సాగిస్తుండటంతో వీధి గుండా వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంతే కాకుండా ఈ రోడ్డు ప్రధాన రహదారులను కలిపే లింకు రోడ్డు కావటంతో నిత్యం వందలాది మంది ఇదే బాట గుండా రాకపోకలు సాగిస్తుంటారు.రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో అందరికి ఇబ్బందిగా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.అదే విధంగా డ్రైనేజీలు కూడా ఆక్రమిస్తుండంతో ప్రజలకు మరింత తిప్పలు తప్పడం లేదు. మురికి కాలువపై గోడ కట్టి గదిని ఏర్పాటు చేయడం కొసమెరుపు.కాగా దీనిని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని,ఆక్రమణకు గురవుతున్న రోడ్లను పరిరక్షించిన పాపాన పోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యలకు పూనుకుంటారో.. లేక స్థానిక పాలకుల ఒత్తిళ్లకు తలొగ్గుతారో వేచి చూడాల్సిందే.

# చెన్నారావుపేట లో శ్రీరామనవమి వేడుకలు



చెన్నారావుపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): మండలంలోని అన్ని గ్రామాలలో రాములోరి కళ్యాణానికి ఆసక్తిగా జనాలు తిలకించారు భక్తులు ఊరంతా ఒక్కదిక్కయి రామ కళ్యాణం లో జరుపుకున్నారు చిన్న పెద్ద తేడా లేకుండా సీతారాముల కళ్యాణానికి అందరూ హాజరయ్యారు గ్రామ పెద్దలు మరియు మాజీ సర్పంచ్లు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ మరియు కార్యదర్శులు పాల్గొని కళ్యాణం జరిపించారు కోనాపురం గ్రామం కాలనీ తండా ఉప్పరపల్లి జల్లి చెన్నారావుపేట అమీనాబాద్ లింగగిరి ఇతర అన్ని గ్రామాలలో సీతారాముల కళ్యాణం జోరుగా కొనసాగాయి తాజా కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు జరిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,మహిళలు పెద్దమ్మల విజయ,బోనగిరి హైమ,రజిత,శ్రావణి,వసంత,స్వరూప,తూటి లక్ష్మి,రాజ్ బుజ్జి,మల్లికంబ, రాధ,గీత,రజిత,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గన్నీస్ మార్చంట్ అసోసియేషన్ పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

### పుస్తకాలు పంచడం తనకెంతో ఆనందం కలిగిస్తుంది వీరేశం వంజరి



హైదరాబాద్ ఏప్రిల్ 17: పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంచడం తనకెంతో ఆనందం కలిగిస్తుందని తెలంగాణ గన్నీస్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరిపే వీరేశం వంజరి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఈరోజు కిషన్ గంజు మార్కెట్లో శ్రీరామనవమి పూజల అనంతరం దాదాపు 500 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు గత 30 సంవత్సరాల క్రితం మార్కెట్ వర్తకులు కీర్తిశేషులు పెంటయ్య గారు ప్రారంభించారని ఆయనతో కలిసి సంయుక్తంగా దాదాపు 20 సంవత్సరాల పాటు కలిసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించామని ఆయన చనిపోయిన పది సంవత్సరాల నుండి తానే స్వయంగా ఆ ఆనవాయితీ కొనసాగిస్తున్నానని ఆయన తెలిపారు. ఇది తమకు ఎంతో సంతోషం కలిగించే కార్యక్రమం అని ఆయన అన్నారు

# పొనకల్ రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





జన్నారం,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) పొనకల్ పట్టణంలో గల రామాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రత్యేక పూజలు చేశారు.బుధవారం రోజున శ్రీరామనవమి పురస్కరించుకొని పొనకల్ పట్టణంలోని రామాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొని ప్రజల సుఖ సంతోషాలతో ఉండి,పాడిపంటలు బాగా పండాలని స్వామివార్లను కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మిక్కిలిని రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం,మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య,గుర్రం మోహన్ రెడ్డి,దాముక కరుణాకర్,దుర్గం లక్ష్మీనారాయణ,సుధీర్,షాకీర్ అలీ, రాహుల్,అబ్దుల్ ముజ్జు,సాగర్ గౌడ్, రాకేష్ గౌడ్,అల్లం పెద్దయ్య, బండారు స్వామి,ననేశ్వర్,పేరం శేఖర్,దుర్గం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి 50 కేజీల బియ్యం అందజేత

### చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



చెన్నరావుపెట .,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): గొల్లపల్లి గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి భక్తుల కొరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరు చెన్నారెడ్డి 50 కేజీ బియ్యం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వంగపండ్ల చిన్న రాజు,మంద శంకర్ ఆకుల మహేష్, కేతిడి రాజేష్ పోలిశెటి సతీష్, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర సతీష్ రామచందర్ బాలు మల్లేష్ రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వైఎస్ఆర్ దంపతులు



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): : మండలంలోని చామపూర్ గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి దివ్యకళ్యాణములో సతీ సమేతముగా పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి.

## శ్రీ వాసవి కాన్యకాపరమేశ్వరి ఆలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం కళ్యాణంలో 251 మంది దంపతులు,1000 మందికి అన్న ప్రసాద వితరణ



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక తాగూర్ రోడ్డులో గల ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం రోజు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశావతారాలలో ఏడవ అవతారం , రావణ సంహారనార్థమై శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్య నవమి గురువారం రోజున పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు జన్మించారన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద పెద్ద తాటాకు పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణం చేస్తారు. ఆయనకు అరటి పండ్లు అంటే ప్రీతికరం. ఆయనను కొలిచేటప్పుడు తప్పనిసరిగా అరటి పండ్లు సమర్పించవలెను. కళ్యాణం రోజున వడపప్పు , పానకం , నైవేద్యాలు చేసి అందరికీ పంచి పెడతారు. అలాగే ఈ కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులచే నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో సుమారు 251 మంది దంపతులు పాల్గొన్నారు. 1000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కూరెళ్ల జనార్ధన్ , జూలూరు అశోక్ , మంచి కంటి వెంకటేశం , జూలూరు కృష్ణమూర్తి , బాదం ప్రకాష్ , పెద్ద ధనంజయ , తోడుపునూరి సత్యనారాయణ , జిల్లా వెంకటరమణ , పబ్బతి సురేందర్ , చింతల వెంకటేశం , పొద్దుటూరి ఉదయ్ కుమార్ , రాజశేఖర్ , బెలిదె ఆనంద్ , గణేష్ , జూలూరు కిరణ్ , ఇమ్మడి నరేందర్ , ప్రొద్దుటూరు నాగేందర్ , గాదె కృష్ణ , నంగునూరి సందీప్ , బెలిదే ప్రవీణ్ మరియు భక్తులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): శ్రీరామనవమి సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య – అనిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో మరియు మండలంలోని సైదాపురం, మైలర్ గూడెం, వంగపల్లి గ్రామాల్లో, గుండాలం మండలం సీతారాంపురం, మాసాన్ పల్లి, గ్రామంల్లో, ఆలేరు మండలం సాయిగూడెం గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మైలర్ గూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ నిర్వాహకులు బీర్ల ఐలయ్య అనిత దంపతులకు శాలువకప్పి స్వామి వారి ఆశీర్వాదం అందజేశారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



కొత్తగూడ ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి ):మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను బుధవారం రోజున భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో, హనుమాన్ ఆలయ ప్రాంగణాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.మండలంలోని పోగుల్లపెల్లి, వెలుబెల్లి, రామాలయాల్లో అంగరంగ వైభవంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించి న అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో మండలంలోని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.

# దేవాలయ నిర్మాణానికి అనంత రాజు గౌడ్ విరాళం



మర్రిగూడ, ఏప్రిల్ 17, (వుదయం ప్రతినిధి):వట్టిపల్లిలోని ఏకశిలపై వెలిసిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మర్రిగూడ మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సిరిసవాడ బిక్షం, ఉపాధ్యక్షులు మల్గిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి నాగరాజు గౌడ్, కోశాధికారి ఎడ్ల కాశయ్య, కార్యవర్గ సభ్యులు సత్యనారి, రమేష్, సత్తయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా శ్రీరాముని వేడుకలు

- కన్నుల పండుగ శ్రీరాముణ్ణి కల్యాణం
- డీజే సౌండ్ల మధ్య యువకుల నృత్యాలు





ముధోల్ ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం భక్తులు శ్రీరామ నవమి వేడుకలను ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ముధోల్ లోని బ్రహ్మణ గల్లీ లోని శ్రీ రామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయంలో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్కాంతులతో ముస్తాబు చేసి సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముందుగా శ్రీ రాముని విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్టర్ లో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. అనంతరం శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన విధుల గుండా డీజే సౌండ్ల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ శ్రీరామనవమిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అనంత సాయి మందిరం వద్ద యువకులు, చైతన్య యూత్ ఆధ్వర్యంలో మజ్జిగను పంపిణీ చేశారు.అదేవిధంగా బట్టి గల్లీలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పులిహోరతోపాటు మంచినీటి సౌకర్యాలు భక్తులకు అందజేశారు. దీంతో వచ్చిన భక్తులందరికీ ఉత్సవ కమిటీ, హిందు వాహిని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ జి.మల్లేష్, ఎస్సై సాయికిరణ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును నిర్వహించారు.

## శ్రీరామనవమి సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కోరుట్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మ్యాకల నర్సయ్య ఎతిరాజం నర్సయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..

- కన్నుల పండువగా సీతారాముల కల్యాణం
- పారవశ్యంలో భక్తులు..



కొండపాక(కుకునూరు పల్లి) వుదయం: ఉమ్మడి కొండపాక మండలంలోని కొండపాక, కుకునూరుపల్లి, దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, రవీంద్ర నగర్, వెలికట్టే, ఆరెపల్లి, లకుడారం, పలు గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలను బుధవారం మండలంలోని భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ఆలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన పలు ఆలయల కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.

# శ్రీ సాయినగర్ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్, 21వ డివిజన్ సాయినగర్ లలో శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రజలు ఆయురారోగ్యాలతో, సంపదలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్ఎంసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల్లి సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు మల్లికార్జున్, శెట్టి స్వామి, మురళి, సంజీవ, శ్రీను, సంతోష్, శివ, 21వ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), సందీప్, రమేష్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారే వాహాజుద్దీన్ కు ఎంఐఎం కు ఎలాంటి సంబంధం లేదు: తీవ్రంగా ఖండించిన ఎంఐఎం నేతలు




కరీంనగర్, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి):ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చుతూ, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వంత పాడుతూ, అధికార దాహంతో పార్టీలు మార్చే వాహజోద్దీన్ అనే వ్యక్తికి ఎంఐఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఎంఐఎం పార్టీ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం ఎంఐఎం పార్టీ నగర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో పలువురు ఎంఐఎం నేతలు మాట్లాడారు. 2020 మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎంఐఎం పార్టీని వెన్నుపోటు పొడిచి, ఎంఐఎం పార్టీకి ప్రెస్ క్లబ్ లో మీడియా ఎదుట రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన వాహాజుద్దీన్, అప్పటి కాంగ్రెస్ నేత, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ తో మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేశాడని, అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని, ఇప్పుడు 2023 పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన వాహాజుద్దీన్, ఎంఐఎం పార్టీ పేరు వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇతర పార్టీల నుంచి వచ్చాడంటే ఉనికిని కోల్పోతాడని గ్రహించి, ఎంఐఎం పార్టీ పేరును వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. వాహజుద్దీన్ ఏపార్టీల్లోనైనా చేరొచ్చని, ఎన్ని కండువాలైనా మార్చుకోవచ్చు తమకు అభ్యంతరం లేదని, ప్రస్తుతం వాహాజుద్దీన్ ఏ పార్టీలో ఉన్నాడో అదే పార్టీ పేరు చెప్పుకొని, పార్టీ మారాలి కానీ, ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసి సుమారు ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ, బుధవారం ఎంఐఎం పార్టీ మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరాడనీ, వివిధ దినపత్రికల్లో, మీడియాలో రావడంతోనే, తాము మీడియా ముందుకు వచ్చి, వివరాలను కూలంకషంగా వివరించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చౌకబారు ప్రకటనలు మానుకోవాలని వాహాజుద్దీన్ కు హితువు పలికారు. ఈసమావేశంలో 3వడివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్, 25వ డివిజన్ అధ్యక్షుడు షేఖ్ సలీం, 4వ డివిజన్ నేత మతీన్, నాయకులు ఖలీఖ్,
షెహ బాజ్ ఖాన్, అస్లం, హమీద్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల ఇంటింటి ప్రచారం

శేరిలింగంపల్లి, ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజక వర్గం చందానగర్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

# శ్రీ రామనవమి వేడుకలో పాల్గొన్న కెఎస్అర్ దంపతులు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోన్ వివిధ డివిజన్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొలన్ తేజశ్రీ రెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, సమర్పించి ఘనంగా కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ యాదవ్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, అనంతయ్య చౌదరి, నరసింహ యాదవ్, మేకల క్రాంతి, శ్రీనివాస్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం.





తిరుపతి జిల్లా,చంద్రగిరి,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): శ్రీకోదండరామస్వామి ఆలయంలో బుధవారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ హరిబాబు, భక్తులు పాల్గొన్నారు.
టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయడమైనది.

# రామ నామ స్మరణతో పులకించిన పల్లెలు కన్నుల పండుగగా శ్రీరామ నవమి...



మర్రిగూడ, ఏప్రిల్ 17, (వుదయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రామ నామ స్మరణతో పల్లెలు పులకించాయి. మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని కట్కూరి వెంకటేష్, పంతంగి లక్ష్మీపతిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ కట్కూరి వెంకటేష్ మాట్లాడుతూ...ఒక వ్యక్తిగా, రాజుగా, తనయుడిగా, అన్నగా, భర్తగా, తండ్రిగా..ఇలా ఎక్కడా ధర్మము తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలి అని చూపినవాడు శ్రీరాముడని కొనియాడారు. ఆ ఆదర్శమూర్తి సర్వదా స్మరణీయుడని అన్నారు.
ఈ కార్యక్రమంలో పూజారి ఎల్వీ శర్మ, సిలువేరు రఘు, నరసింహ, శేఖర్, అంజి, అభి సందేశ్, శ్రీశైలం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి కరపత్రాలు పంపిణీ

బాల్కొండ,,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): నవీపేట్ మండల వ్యాప్తంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు ద్యాగ సరిన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ స్టిక్కర్ తో పాటు బిజెపి కరపత్రాలను మరియు శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీరాముని చిత్తం చిత్ర పటాలతో పాటు కాషాయ జెండాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రధాన కార్యదర్శిలు బందెల ఆనంద్, రాజేందర్ గౌడ్, నాయకులు భూషణ్, రాజశేఖర్, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్ చార్జ్ లు పాల్గొన్నారు.

# 19 న భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగీర్ నామినేషన్

– జయప్రదం చేయాలని పాలడుగు నాగార్జున పిలుపు



మర్రిగూడ, ఏప్రిల్ 17, (వుదయం ప్రతినిధి): సీపీఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ ఈ నెల 19న భువనగిరిలో నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి వేలాదిమందిగా తరలి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ మండలం శివన్న గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారంకై ఉద్యమాలు చేసే నాయకుడు ఎండి జహంగీర్ అని అన్నారు. దేశంలో ఎర్రజెండా అవసరం ఎంతైనా ఉందని, ప్రశ్నించే పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టులేనని అన్నారు.

కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టులు దేనని అన్నారు. దేశం పెట్టుబడిదారుల చేతుల్లోకి అధికారం వెళ్తే దేశాన్ని దోపిడీ చేయడానికి చూస్తారని, పేద ప్రజల నాయకుడికి ఓటు వేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, శివన్నగూడెం గ్రామ కార్యదర్శి సత్తయ్య, నాయకులు అబ్బనగోని యాదయ్య, పల్లా నరసింహ, మానుపాటి యాదయ్య, ప్రకాష్, నరేందర్, నగేష్, సోమయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రంగాలలో సేవలకు గాను పలువురికి పురస్కారాలు అందజేత



జన్నారం,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి) వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ప్రముఖులకు ఆదర్శ రత్న పురస్కారాలు అందజేశారు. బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని రాంనగర్ లోని రామాలయ ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా ఆదర్శ కళా సమితి ఆధ్వర్యంలో పలు రంగాల్లో వశిష్ట సేవలు అందించినందుకు గాను ఉత్తమ "ఆదర్శ రత్న'' పురస్కారాలను అందజేశారు. ఉపాధ్యాయులుగా నల్ల రాంరెడ్డి,సేవకులుగా గుర్రం మోహన్ రెడ్డి,సేవా సంస్థగా మోటివేషన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బానావత్ ప్రకాష్ నాయక్, సేవకులు గా జై హనుమాన్ యూత్,ఉత్తమ సర్పంచ్ గా గుర్రం శిరీష గోపాల్ రెడ్డి,ఫోటోగ్రాఫర్ గా బుద్ధం అంజన్ కుమార్,ఉత్తమ మహిళగా ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ,ఉత్తమ కళాకారులుగా నేదురి సాయిరాజ్,ఉత్తమ నృత్య కళాకారునిగా నీరటి ఉమాదేవి,ఉత్తమ అంబేద్కర్ వాదిగా సిటిమల భరత్ కుమార్,కళాకారునిగా
లింగం పల్లి శ్రావణి లకు ఈ పురస్కాలను అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళా సమితి అధ్యక్షులు లింగంపల్లి రాజలింగు, గౌరవ అధ్యక్షులు ఆకుల నరేష్,ప్రధాన కార్యదర్శి కొండూరు రాజు,ఉపాధ్యక్షులు మామిడిపల్లి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య రమేష్, సాంస్కృతిక కార్యదర్శి,లింగంపల్లి మనోజ్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో వైసీపీకి కీలక నేత గుడ్ బై.

– పులివర్తి నాని సమక్షంలో టీడీపీ తీర్థం.



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. బుధవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తొండవాడ పంచాయతీకి చెందిన మాజీ తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ రఘు రామి రెడ్డి అల్లుడు, వైసీపీ కీలక నేత బొందు మహేష్ రెడ్డి, రామిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ పూతలపట్టు సుబ్రమణ్యం యాదవ్, గొట్టిపాటి శ్రీహరి నాయుడు, కూచివారిపల్లెకు చెందిన చంగల్ రాయుడు, నాగేష్, శంకరమ్మ నాగయ్య గారి పల్లికి చెందిన వెంకటాద్రి నరసింగాపురం చెందిన వ్యక్తి కన్నయ్య యాదవ్ , యువత చేతన్ కుమార్, ప్రేమ్, గుణ, శేఖర్, గణి, విలోచ్, సుదీర్, కార్తీక్, వెంకటేష్, తిలక్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

చేవెళ్ల,,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు సుమారుగా 170 మందికి పైగా బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. చేరిన వారికి స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అనుముల గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



సాగర్ నియోజకవర్గం ఏప్రిల్ 17 (వుదయం ప్రతినిధి ) అనుముల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి- దీప్తి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం కూడా జరిగినది.

కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పిల్లి ఆంజనేయులు చంద్రకళ దంపతులు, మరియు మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు,కాంగ్రెస్ నాయకులు మజ్జిగపు అశోక్ రెడ్డి,,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, మాజీ జెడ్పిటిసి యడవెల్లి సోమశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు చిట్టిపోలు శ్రీధర్, మిట్టపల్లి శ్రీనివాస్, కాకునూరు శ్రీనివాస్, జూపల్లి కోటేష్ , బక్కతట్ల శ్రీను , సైదులు,సింగారపు నగేష్, ఎడవెల్లి రంజిత్, రాపోలు శ్రీనివాస్, గంపల సత్యనారాయణ, పిట్టల ఏడుకొండలు,ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతరాముల కళ్యాణం

**– సీతాదేవికి మంగళ సూత్రాన్నికానుక ఇచ్చిన పాల బిందెల రమణ సత్తయ్య**



యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచందర్ ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవంలో లోకమాత సీతాదేవికి మంగళ సూత్రాన్ని కానుకగా అందించిన పాలబిందెల రమణా సత్తయ్య తీర్థ ప్రసాదాలు అందించిన దాత బట్టమేకల వీరన్న ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న, మహేశ్వరం శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు లింగాల అనిల్ గౌడ్, కర్ల నాగేష్ తదితర గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మర్రిగూడ ఇంచార్జీ ఎంపీపీగా కట్కూరి వెంకటేష్ గౌడ్..



మర్రిగూడ, ఏప్రిల్ 17, (వుదయం ప్రతినిధి): గత ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఖాళీగా ఉన్న మర్రిగూడ ఎంపీపీ సీటుకు మళ్ళీ ఎన్నిక నిర్వహించే వరకు ఇంచార్జి ఎంపీపీగా కట్కూరి వెంకటేష్ (వైస్ ఎంపీపీ)ను నియమించాలని స్థానిక మండల పరిషత్ అధికారులకు ఉత్తర్వులు అందాయి. ఈనెల 18 నుండి అనగా గురువారం నుండి ఇంచార్జీ ఎంపీపీగా మర్రిగూడ ఎంపీటీసీ కట్కూరు వెంకటేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించనున్నారు

అని ఎంపీడీవో మునయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

# కమనీయం సీతారాముల కళ్యాణం ఇల్లందకుంటలో కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవం

**: పట్టు వస్త్రాలు సమర్పించిన కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఏప్రిల్17(వుదయం ప్రతినిధి):అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంటలోని సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలకు వేలాది మంది భక్తజనం హాజరయ్యారు. కళ్యాణాన్ని వీక్షించి పులకించిపోయారు. కళ్యాణానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. అంతకుముందు సీతారామచంద్రస్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఊరేగింపు మధ్య తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించారు. వేద పండితులు అభిజిత్ లగ్న సుముహూర్తం సమయాన మంత్రోచ్ఛారణాల మధ్య సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. కళ్యాణాన్ని కలెక్టర్ తిలకించారు. భక్తులకు స్వామివారి తలంబ్రాలను ఆలయ సిబ్బంది అందజేశారు. రైస్ మిల్లర్ల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ రమేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాణి, ఆలయ ఈవో సుధాకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిత్య అన్నదానం మంచి కార్యక్రమం

"కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి"

ఇల్లందకుంటలో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో భక్తులకు, పలు కార్యక్రమాలకు హాజరయ్యే వారికి నిత్య అన్నదానం చేయడం చాలా మంచిదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం స్వామివారి కళ్యాణానికి హాజరై నిత్య అన్నదాన సత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నదాన కార్యక్రమంపై నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, నిత్య అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షుడు ఎలుగూరి రమేష్, అధ్యక్షుడు కాసం నగేష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# కాళ్లను సతీష్ తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



మహబూబాబాద్ డోర్నకల్ / ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): డోర్నకల్ వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిపి ప్రజలు కొనియాడారు.బుధవారం కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ తన మాతృమూర్తి కళ్లెపు సత్యవతి జ్ఞాపకార్థం రెండవ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ప్రజల సమక్షంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కళ్లెపు నారాయణ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే అదృష్టం కలగడం సంతోషంగా ఉందన్నారు.త్వరలో తన తల్లి జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు ఉపయుక్తంగా ఉండే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిక్షంరెడ్డి,సమ్మిరెడ్డి,చిలుముల రఘు,కల్లెపు వెంకన్న,చిన్న బిక్షంరెడ్డి, లింగయ్య చేపూరి,పెరమైయశ్రీనూ,పగిడిపల వెంకన్న,గంధసిరి ఉపేందర్,మేకపోతుల రామస్వామి,కల్లెపు అశోక్,పెట్టిక వెంకట్రాములు,సంతోష్ బీమానబోయిన, కృతిక,శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న,రామచరీ వనుగంటి,ఉపేందర్ రెడ్డి,రామకృష్ణ,మధు, అంజయ్య,రాజు,హరీష్,లోకేష్, శ్రవణ్,కేరళనగేష్,రామ,చందు,రమేష్, మహేష్,మేకపోతుల వెంకన్న,గోపి వెంకన్న, రమేష్,వీరన్న,పుల్లయ్య,యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

- **వేదమంత్రాల మధ్య సీతారాముల కళ్యాణం**
- **మండల వ్యాప్తంగా రామాలయాలకు పోటెత్తిన భక్తులు**
- **వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి**

పాపన్నపేట ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి ): మనం న్యూస్: పాపన్నపేట మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను బుధవారం భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక కనువిందు చేసింది. ఒక్కరోజు ముందుగానే గ్రామాలలో రామాలయాలను అందంగా ముస్తాబు చేసి, మామిడి తోరణాలు వివిధ రకాల పూలతో ముస్తాబు చేశారు. భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, శ్రీ సీతారాముల ఊరేగింపు, కళ్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఆయా గ్రామాల్లోని రామాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో గ్రామాలన్ని శ్రీరాముని నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలోని శ్రీహరి హర క్షేత్ర ఆలయంలో పాపన్నపేట ఎంపీపీ దంపతులు చందన ప్రశాంత్ రెడ్డి లు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు.







# సీతారాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణంలో పాల్గొన్నా ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య



యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): మండలంలోని సీతారాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రుల ఆశీస్సులు ఎల్లప్పుడు ఆలేరు నియోజకవర్గం పై ఉండాలని సీతారాంపురం గ్రామ ప్రజలు స్వామి వారి పేరుని గ్రామానికి పెట్టుకొని కలిసి గట్టిగా స్వామివారి కళ్యాణం నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో మీ అందరితో కలిసి పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చలపతిరావు శోభారాణి సింగల్ విండో చైర్మన్ లింగాల బిక్షం సీతారాంపురం గ్రామస్తులు నాయకులు చిందాం ప్రకాష్ పొడిచేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు

షాద్నగర్, ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం శ్రీరామనవమి సందర్భంగా నియోజకవర్గ ప్రజానీకానికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. శ్రీరామ చంద్ర స్వామి సమస్త లోకానికి ఆదర్శ ప్రియుడని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

రాజేంద్రనగర్ ,ఏప్రిల్ 17(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ గెలుపునకు మహిళలు కృషి చేయాలని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కోరారు. శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ లో మహిళా సదస్సు నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రంజిత్ రెడ్డి భార్య సీతారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు బీజేపీ మానిపెస్టో లో చోటు కూడా కరువు?

**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "ఆవేదన**



హైదరాబాద్ ఏప్రిల్ 17 : చాంతాడంత మేనిపెస్టో ప్రకటించిన బీజేపీ "ఎన్విరాన్మెంట్ పరిరక్షణకు చోటు కల్పించకపోవడం హాస్యాస్పదంగా ఉందని, నిత్యం స్వచ్ఛ భారత్ అంటూ మాటలు గుప్పించే బీజేపీ జాతీయ నాయకత్వం ఎన్నికల వేళ ఆ విషయాన్ని మర్చిపోవడం అత్యంత బాధాకరమని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "ఆవేదన వ్యక్తం చేసింది. కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం మీడియా ద్వారా బీజేపీ నాయకత్వానికి గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటుకు మేనిపెస్టోలో చోటు కల్పించాలని బహిరంగ డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ బుధవారం పలు పత్రికల్లో, మీడియాల్లో విడుదల చేసిన మేనిపెస్టో ప్రకటనల్లో పర్యావరణం పరిరక్షణ ఊసు లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. మీ మేనిపెస్టో తో అనేకమంది పర్యావరణ వాదులు,

పర్యావరణ అభిలాషులు తీవ్ర ఆవేదన చెందినట్లు వారు పేర్కొన్నారు. పర్యావరణం అంటే సమస్త మానవాళి మనుగడకు సంబంధించిన అంశం అన్నారు. అలాంటి గొప్ప సమస్య పరిష్కారానికి పార్టీ విధానం వెల్లడించకుండా మేనిపెస్టో రూపొందించడం చూస్తుంటే ఓట్ల ఉద్దేశ్యం తప్ప సామాజిక బాధ్యత కనిపించడం లేదని విమర్శించారు. గత పదేళ్ల నుంచి స్వచ్ఛత గురించి మాట్లాడుతున్న ఆ పార్టీకి పర్యావరణంపై ఏపాటిబాధ్యత ఉందో తేటతెల్లమైందని, ఈ రకమైన ఉదాసీనత తగదని హితవుపలికారు. ఇప్పటికైనా బీజేపీ తన మేనిపెస్టో లో పర్యావరణానికి బడ్జెట్లో పది శాతం నిధుల హామీతో "గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటుకు సానుకూలత ఇస్తూ మేనిపెస్టో పునరుద్ధరించి ప్రచారం లో పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

అంతేగా ఈ డిమాండ్ అన్నిపార్టీలకు వర్తిస్తుందని వారు హెచ్చరించారు.

# సినిమా

## విడుదల తేదీని ప్రకటించిన నితిన్ 'రాబిన్‌హుడ్'



టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి ఆదరణ లభించింది. అయితే నేడు శ్రీరామ నవమి సందర్భంగా మూవీ నుంచి విడదల తేదీ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను వరల్డ్ వైడ్‌గా 2024 డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ సినిమాలో రాశీఖన్నాను నాయికగా ఖరారు చేసినట్లు సమాచారం. గతంలో ఈ జంట 'శ్రీనివాస కల్యాణం' చిత్రంలో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత మరోసారి ఈ జోడీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ కీలకపాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. నితిన్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని సంజయ్‌దత్ ఈ సినిమాకు తీసుకున్నట్లు టాక్ నడుస్తుంది. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫర్ కాగా.. ప్రవీణ్ పూడి ఎడిటర్. రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.



## మాటిస్తున్నా.. అంతకుమించి

ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో వచ్చిన చిత్రం హనుమాన్. తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరెకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ కలెక్షన్ల వర్షం కురిపించింది. సంక్రాంతి రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పెద్ద సినిమాలతో పోటీ పడి రూ.250 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. హనుమాన్ సూపర్ హిట్ కావడంతో ఈ చిత్రాని సీక్వెల్ కూడా ఉంటుందని ఇప్పటికే ప్రశాంత్ వర్మ ప్రకటించారు. ప్రస్తుతం అదే పనిలో బిజీగా ఉ?న్నారు. ఇవాళ శ్రీరామనవమి సందర్భంగా అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు ప్రశాంత్. సీక్వెల్‌గా వస్తోన్న జై హనుమాన్ మూవీ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ విషయాన్ని తన ట్విటర్ ద్వారా వెల్లడించారు. హనుమాన్ కంటే అద్భుతంగా ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు తెలిపారు. ఈ పవిత్రమైన శ్రీరామనవమి సందర్భంగా మీకు మాటిస్తున్నా అంటూ పోస్ట్ చేశారు. కాగా.. జై హనుమాన్ చిత్ర పనులు ఏడాది కిందటే మొదలు పెట్టామని ప్రశాంత్ వర్మ ఇటీవల తెలిపారు. కథ సిద్ధంగా ఉందని.. ఎలా తీయాలో అన్న విషయంపై ఇంకా వర్క్ జరుగుతోంది. వీఎఫ్ఎక్స్‌తో పాటు మిగిలిన వాటిపై ఓ క్లారిటీ రాగానే షూటింగ్ మొదలవుతుందన్నారు. రాబోయే సినిమాల నాణ్యత విషయంలో అస్సలు రాజీపడది లేదని ప్రశాంత్ వర్మ చెప్పుకొచ్చారు.

## ఫుల్ జోష్ చూపిస్తున్న తమన్నా...



తెలుగు, తమిళ పరిశ్రమలలో టాప్ హీరోయిన్ గా చాలా సంవత్సరాలు కెరీర్ ను కొనసాగించిన ముద్దుగుమ్మలలో మిల్కీ బ్యూటీతమన్నా ఒకరు. హ్యాపీ డేస్మూవీ ద్వారా అద్భుతమైన విజయాన్ని అందుకొని తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపును ఈ బ్యూటీ సంపాదించుకుంది. ఆ తర్వాత ఈమెకు వరుసగా టాలీవుడ్ టాప్ హీరోల సరసన అవకాశాలు దక్కడం ... అలాగే ఈమె నటించిన చాలా శాతం మూవీలు బాక్స్ ఆఫీస్ దగ్గర మంచి విజయాలను సాధించడంతో చాలా తక్కువ కాలంలో ఈమె టాలీవుడ్ ఇండస్ట్రీ లో టాప్ స్థాయికి వెళ్లిపోయింది. అలాంటి సమయంలోనే ఈమెకు కోలీవుడ్ ఇండస్ట్రీ నుండి కూడా వరుస అవకాశాలు దక్కాయి. అక్కడ కూడా మంచి విజయాలను అందుకొని చాలా తక్కువ సమయంలో కోలీవుడ్ ఇండస్ట్రీ లో కూడా టాప్ హీరోయిన్ గా మారిపోయింది. ఇలా తెలుగు , తమిళ సినీ పరిశ్రమలలో చాలా కాలం క్రేజ్ ఉన్న నటిగా కెరియర్ ను కొనసాగించిన ఈ బ్యూటీ ఇప్పటికీ కూడా వరుస సినిమాలలో నటిస్తూ కెరియర్ ను ఫుల్ బిజీగా ముందుకు సాగిస్తుంది. కేవలం సినిమాల్లో నటించడం మాత్రమే కాకుండా యంగ్ ఏజ్ లో కూడా ఆరబోయని స్థాయిలో కొన్ని సినిమాల్లో ఈ బ్యూటీ ఈ వయసులో తన అందాలను ఆరబోస్తూ కొర్రకారుకు మంచి కిక్ నీ ఎక్కిస్తోంది. తాజాగా ఈమె "అరుణ్మనై 4" అనే తమిళ సినిమాలో కీలక పాత్రలు నటించింది. ఈ మూవీ తెలుగులో "బాక్" అనే పేరుతో విడుదల కానుంది. ఈ మూవీ నుండి కొన్ని రోజుల క్రితం ఓ పాటను విడుదల చేయగా అందులో తమన్నా తన అందాలతో ప్రేక్షకులకు మంచి కిక్ ను ఎక్కించింది.

## రజనీకి కూతురుగా శృతిహాసన్?



సూపర్ స్టార్ రజనీ కాంత్ పోయిన సంవత్సరం జైలర్ అనే మూవీ తో ప్రేక్షకులను పలకరించి బాక్స్ ఆఫీస్ దగ్గర సూపర్ సాలిడ్ విజయాన్ని అందుకున్న విషయం మనకు తెలిసిందే. ఈ మూవీ తర్వాత రజిని తన కూతురు అయినటువంటి ఐశ్వర్య రజనీ కాంత్ దర్శకత్వంలో రూపొందిన లాల్ సలామ్ అనే మూవీ లో ఓ చిన్న పాత్రలో నటించాడు . మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమాబాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టింది.ప్రస్తుతం రజనీ చేతిలో అనేక సినిమాలు ఉన్నాయి. అందులో ఒకటే లోకేష్ కనకరాజు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా. లోకేష్ ప్రస్తుతం తమిళసినిమాఇండస్ట్రీ లో టాప్ దర్శకులలో ఒకరిగా కెరియర్ ను కొనసాగిస్తున్నాడు. ఇలా కోలీవుడ్ టాప్ హీరో అయినటువంటి రజనీ కాంత్ ... కోలీవుడ్ టాప్ డైరెక్టర్లోకేష్ కనకరాజు కాంబోలో రూపొందుతున్న మూవీ కావడంతో ప్రస్తుతం ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మూవీ కి చిత్ర బృందం ఇప్పటి వరకు టైటిల్ ను కన్ఫామ్ చేయలేదు. దానితో "తలైవర్ 171" అనే వర్కింగ్ టైటిల్ తో ఈ సినిమా చిత్రీకరణను ఈ మూవీ యూనిట్ జరుగుతుంది. ఏప్రిల్ 22 వ తేదీన ఈ చిత్రం కి సంబందించిన టైటిల్ టీజర్ విడుదల కానుంది. ఇక తాజాగా ఈ మూవీ కి సంబంధించిన ఒక అదిరిపోయే క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది ఈ మూవీ లో శృతి హాసన్ నటిస్తున్నట్లు ... అందులో భాగంగా ఈ సినిమాలో శృతి హాసన్ , రజనీ కాంత్ కూతురి పాత్రలో కనిపించనున్నట్లు ఈ పాత్ర సినిమాకి హైలైట్ గా ఉండబోతున్నట్లు ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతుంది.

## కమిట్‌మెంట్ ఇచ్చిన వాళ్లకు కూడా ఛాన్స్‌లు రావడం లేదు



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే బిగ్‌బాస్ బ్యూటీ హిమజ సినిమా ఛాన్సుల గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుమారు పదేళ్ల క్రితం సీరియల్లతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన హిమజ 2013లో రామ్ నటించిన శివమ్ సినిమాలో ఛాన్సు దక్కించుకుంది. ఆ తర్వాత నేను శైలజ, శతమానంభవతి, వరుడు కావలెనుతో పాటు తెలుగులో పలు సినిమాల్లో డిఫరెంట్ క్యారెక్టర్స్ చేసింది హిమజ. సినిమాల్లోనే కాకుండా బుల్లితెరపై కొంచెం ఇష్టం కొంచెం కష్టం తో పాటు మరికొన్ని సీరియల్స్‌లో నటించి ప్రేక్షకులకు చేరువైంది. బిగ్ బాస్ 3 సీజన్‌లో కంటెస్టెంట్‌గా మెప్పించిన హిమజ తెలుగు పరిశ్రమలో మరింత పాపులర్ అయ్యారు. ప్రస్తుతం ఆమెకు అవకాశాలు వస్తున్నప్పటికీ సెలెక్టెడ్ ప్రాజెక్ట్‌లు చేస్తూ కొనసాగుతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హిమజకు ఓ ప్రశ్న ఎదురైంది. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువ వస్తున్నాయి.. దానికి కారణం ఏంటి అనే ప్రశ్న ఎదురైంది. అందుకు హిమజ ఇలా చెప్పుకొచ్చారు. 'తెలుగు అమ్మాయిలు ఒకప్పుడు రిజర్వ్‌డ్‌గా ఉండేవారు. ఇండస్ట్రీలో కమిట్‌మెంట్ ఇస్తేనే ఛాన్సులు వస్తాయి అనుకోవడం తప్పు.. విషయం ఏమిటంటే కమిట్‌మెంట్ ఇచ్చిన వాళ్లందరికీ కూడా ఆఫర్స్ రావడం లేదు. అలా అని అవకాశాలు అందుకున్న వారందరూ కమిట్‌మెంట్ ఇచ్చినవాళ్లు కాదు. ముంబై నుంచి వచ్చిన వాళ్లకు మాత్రం ఇక్కడ ఆఫర్స్ ఇస్తారు.. వారిలో ఏం నచ్చిందో తెలియదు. ఒక్కోసారి తెలుగు అమ్మాయిలు కూడా హీరోయిన్ అయితేనే చేస్తాను అనే వారు కూడా ఉన్నారు. అది చాలా తప్పు. ఫస్ట్ అవకాశం వస్తే తీసుకొని సద్వినియోగం చేసుకుంటే ఏదోరోజు మంచి భవిష్యత్ ఉంటుంది. నా వరకు అయితే హీరోయిన్ మాత్రమే కావాలని రాలేదు. నాకు ఏ అవకాశం వచ్చినా చేస్తాను. నాకు మొదట పనిమనిషి పాత్ర వచ్చింది చేశాను. ఆ తర్వాత మంచి అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం నేను హ్యాపీగానే ఉన్నాను. తెలుగు అమ్మాయి అయిన హిమజ సీరియల్ నటిగా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆమెను చూసిన వారు ఎవరైనా సరే హీరోయిన్ మెటీరియల్ అనాల్సిందే. కానీ ఆమెకు ఛాన్సులు అయితే దక్కాయి కానీ హీరోయిన్‌ను చేయలేకపోయాయి.

# కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బీఆర్ఎస్ పునాదులే కూల్చేస్తాం

-మొదటి పేజి తరువాయి

మంత్రి జగదీశ్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. రావులు అందరూ జైలుకు వెళితే కనుక చర్లపల్లి జైలు సరిపోదని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 15 లోక్ సభ స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు.

**ఇకపై మేమూ వెంటాడుతాం...**

విటమిన్ డీ తీసుకొని కేసీఆర్ దొంగ దీక్షలు చేసి చావు నోట్లో తలపెట్టి ఉద్యమం చేశానని చెప్పుకుంటారా అంటూ మండిపడ్డారు. కవిత జైలుకు పోయినా బుద్ధి మారలేదా అని ప్రశ్నించారు. అవినీతి చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో రైస్ మిల్లుల దగ్గరికి తాను వెళ్ళాక రైతుల ధాన్యం రూ.2500 కొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండు సార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదన్నారు. 12-13 సీట్లలో కాంగ్రెస్ గెలుస్తుందని... బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదన్నారు. కవిత జైలుకు పోయాక కేసీఆర్‌కు మెంటలా ఉందని.. అందుకే రేవంత్ బీజేపీలోకి పోతున్నారని అంటున్నారని మండిపడ్డారు. రెండేళ్లయినా కవితకు బెయిల్ రాదన్నారు. కేసీఆర్ కట్టె పట్టుకొని వేటాడుతాం



అంటున్నారని.... రేపటి నుంచి తామూ వెంటాడుతామంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

**మూడు నెలల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుంది.**

కల్వకుంట్ల కవిత చేసిన పనికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అలాగే, మెదక్‌లో ఎన్ని కోట్లు ఖర్చు చేసిన బీఆర్ఎస్ గెలవలేదని జోస్యం చెప్పారు.

కాగా, మంత్రి కోమటిరెడ్డి బుధవారం నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ.. 'ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం. మేము గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఒక్కరు కూడా మిగలరు. మూడు నెలల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుంది. మెదక్‌లో వెయ్యి కోట్లు ఖర్చు చేసినా బీఆర్ఎస్ గెలవలేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుంది.

కేసీఆర్ కూతురు అవినీతి చేసి తీహార్ జైలులో ఉన్నారు. బిడ్డ చేసిన పనికి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు జైలుకు వెళ్తారు. యాదాద్రి పవర్ ప్లాంట్ అవినీతి విషయంలో జగదీష్ రెడ్డి జైలుకు పోతారు. జగదీష్ రెడ్డి వేల కోట్ల రూపాయాలు దోచుకున్నారు. శంషాబాద్‌లో ఫామ్ హౌస్ కూడా కొన్నాడు. జగదీష్ రెడ్డి అవినీతిని బయటకు తీస్తాం. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# అభ్యర్థుల నామినేషన్లపై బీజేపీ నయా ప్లాన్..

-మొదటి పేజి తరువాయి

నామినేషన్ రోజు ఒక్కో నేషనల్ లీడర్ ఉండేలా తెలంగాణ బీజేపీ షెడ్యూల్ ఫిక్స్ చేసింది.




**ఏయే అభ్యర్థికి.. ఎవరెవరు రానున్నారో చూద్దాం...**

1) మెదక్ - రఘునందన్ రావు, 18న నామినేషన్
గోవా సీఎం ప్రమోద్ సావంత్ హాజరు.
2) మల్కాజ్ గిరి - ఈటల రాజేందర్, 18 న నామినేషన్
కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్ పూరీ హాజరు
3) మహబూబ్ నగర్ - డీకే అరుణ,18 న నామినేషన్
4) సికింద్రబాద్ - కిషన్ రెడ్డి,19 న నామినేషన్
వీరికి కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు
5) ఖమ్మం - తాంద్ర వినోద్ రావు, 19 న నామినేషన్
కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు
6) జహీరాబాద్ - బీబీ పాటిల్, 22న నామినేషన్
మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హాజరు
7) చేవెళ్ళ - కొండా విశ్వేశ్వర్ రెడ్డి, 22 నామినేషన్
కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ హాజరు
8) నల్గొండ - సైది రెడ్డి, 22 న నామినేషన్
కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ హాజరు
9) మహబూబాబాద్ - సీతారం నాయక్, 22న నామినేషన్
కేంద్ర మంత్రి కిరణ్ రిజుజి హాజరు
10) భువన గిరి - బూర నర్సయ్య గౌడ్, 23 న నామినేషన్
11) పెద్దపల్లి - గోమాస శ్రీనివాస్ 24 న నామినేషన్
వీరికి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరు
12) అదిలాబాద్ - నగేశ్ 24న నామినేషన్
ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్ హాజరు
13) హైదరబాద్ - మాధవి లత 24న నామినేషన్
కేంద్ర సమాచార శాఖ మంత్రి అరుణ్ ఠాకూర్ హాజరు
14) వరంగల్ - అరూరి రమేష్, 24న నామినేషన్
కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరు
15) కరీంనగర్ - బండి సంజయ్, 25 న నామినేషన్
గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కిషన్ రెడ్డి హాజరు
16) నిజామాబాద్ - అరవింద్, 25న నామినేషన్
కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరు
17) నాగర్ కర్నూల్ - భరత్, 25న నామినేషన్
గుజరాత్ సీఎం భూపేంద్రా పటేల్, కిషన్ రెడ్డి హాజరు

# రైతుల చుట్టూ రాజకీయం

-మొదటి పేజి తరువాయి

కూటమి పార్టీలు జాతీయ రాజకీయ అంశాలే ప్రాధాన్య అంశాలుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ పార్టీలను పక్కన పెడితే ప్రాంతీయ పార్టీలు ఉన్న రాష్ట్రాల్లో కూడా వారి ఎజెండా జాతీయ అంశాల చుట్టు పరిభ్రమిస్తుంటే... తెలంగాణలో మాత్రం స్థానిక అంశాలనే ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రధాన ఎజెండాగా ప్రచారం చేస్తున్నాయి. అందులోను రైతు సంబంధింత అంశాల చుట్టే అటు అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తిరగడం విశేషంగా చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో పరాభవం పొందిన బీఆర్ఎస్ తిరిగి తన బలం పెంచుకునే దిశగా మరో సారి అన్నదాతలనే నమ్ముకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ లోనే ఎక్కువ స్థానాలు గెల్చుకున్న గులాబీ పార్టీని రూరల్ తెలంగాణలోని ఫలితాలు పెద్ద దెబ్బతీసాయి. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ,వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పెద్దఎత్తున సీట్లు గెల్చుకుని మరో దఫా అధికారం చేపడతామని భావించిన బీఆర్ఎస్ కు ఆ జిల్లాల్లో ఘోర పరాభవం మిగిలింది. మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలే కారు పార్టీ పరువు కాపాడాయి. దీంతో రూరల్ తెలంగాణపై దృష్టి సారించిన గులాబీ దళపతి కేసీఆర్ రైతు ఎజెండాను మరో సారి పైకి తీసారు. ఈ క్రమంలోనే పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్ రావు రూరల్ తెలంగాణలో విస్తృతంగా ప్రర్యటించారు. రైతుల పొలం బాట పట్టి ఎండిన పంటలను పరిశీలించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాగు నీరు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. మరో వైపు కేసీఆర్ సైతం నల్గొండ, వంరగల్ జిల్లాల్లో ప్రత్యేకంగా రైతుల కోసం పర్యటన చేపట్టారు. ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు . 2 లక్షల రైతు రుణ మాఫీ పై రేవంత్ ప్రభుత్వాన్నినిలదీసారు. 200 మంది రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ జవాబుదారీ అంటూ నిప్పులు చెరిగారు. రైతు బంధు కింద 15 వేల రూపాయల ఆర్థిక సాయం , ఎండిన పంలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలా రైతు సంబంధిత అంశాలను ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ , బీజేపీ ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ గులాబీ పార్టీ ఎన్నికల రాజకీయాల్లో సాగుతోంది.



వికసిత్ భారత్ కోసం మూడో సారి ప్రధానిగా మోదీని గెలిపించాలని దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రచారం చేస్తోంది. అయితే తెలంగాణలో మాత్రం బీజేపీ రైతు అంశాల పైనే ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ లను లక్ష్యాంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తోంది. కరీంనగర్ లో ఎంపీ బండి సంజయ్ ఇటీవలే ఒక రోజు రైతు దీక్ష చేపట్టారు. హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి దీక్ష నిర్వహించారు. రైతులకు సాగు నీరు ఇవ్వడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఎకరాకు 25 వేల నష్ట పరిహారం చెల్లించాలని, అన్ని పంటలకు రూ. 500 బోనస్ ఇవ్వాలని ఈ దీక్ష ద్వారా బీజేపీ డిమాండ్ చేసింది. రైతు భరోసా కింద 15వేల ఆర్థిక సాయం చేయాలని, రైతు కూలీలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేస్తూ కమలం నేతలు దీక్షలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను రైతు సమస్యలపై నిలదీయడం ద్వారా ఈ ఎన్నికల్లో లబ్ధి పొందే ప్లాన్ ను అమలు చేస్తున్నాయి.దేశ మంతటా ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమని గెలిపించాలని, రాహుల్ ను ప్రధాని చేయాలని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని ప్రచారం చేస్తోంది. అయితే తెలంగాణ కాంగ్రెస్ నేతలు మాత్రం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు లెవనెత్తుతోన్న రైతు హామీలపైనే దృష్టి పెట్టి కౌంటర్ చర్యలు చేపట్టింది. రైతులకు నీరు ఇవ్వడం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ప్రతిపక్షాలు విమర్శిస్తుంటే, తాము అధికారంలోకి వచ్చి మూడు నెలలే అవుతుందని, బీఆర్ఎస్ పాలనలోనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని కాంగ్రెస్ కౌంటర్ ప్రచారం మొదలు పెట్టింది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు కూడా 2 లక్షల రైతు రుణ మాఫీ హామీ పై కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. నిన్న నారాయణ పేటలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు హామీల్లోని రెండు రైతు హామీలను అమలు తేదీని ప్రకటించారు. ఆగష్టు 15వ తేదీ లోపు రాష్ట్రంలోని అర్హులైన 69 లక్షల రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించారు. వచ్చే సీజన్ నుండి ధాన్యానికి 500 రూపాయలు క్వింటాకు బోనస్ గా చెల్లించనున్నట్లు స్పష్టం చేశారు.ఇప్పటి వరకు బీఆర్ఎస్, బీజేపీలు రైతు రుణ మాఫీ విషయంలో కాంగ్రెస్ పై విమర్శలు ఎక్కుపెడుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ గా ఆగష్టు 15 లోపు మాఫీ ఉంటుందని చెప్పి ప్రతిపక్షాల నోరు మూసే ప్రయత్నం చేశారు. అయితే రానున్న రోజుల్లో సాగు నీరు విషయంలోను ప్రతిపక్షాలు అధికార కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టే అవకాశాలున్నాయి. పంటలు ఎండిపోవడం కాంగ్రెస్ పార్టీకి కొంత ఇబ్బంది కలిగించే పరిణామం అనే చెప్పాలి. అయితే ఎన్నికలు దగ్గవుతున్న కొద్ది రైతుల అంశమే ప్రధాన ఎన్నికల ప్రచారంశం అవుతుందా.. లేక జాతీయ అంశాలు తెరపైకి వస్తాయా అన్నది మాత్రం వేచిచూడాలి. అంతే కాకుండా ఈ మూడు పార్టీల్లో రైతు ఓటు బ్యాంకు కొల్లగొట్టే పార్టీ ఏదా అన్నది కూడా వేచి చూడాల్సిన విషయమే.

## సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ

-మొదటి పేజి తరువాయి



ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం విచారణ జరపనుంది.

2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ఎర చూపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నించారు. ఈ వ్యవహారాన్ని తెలంగాణ ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. స్టీఫెన్‌సన్‌ను టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని చంద్రబాబు ప్రలోభ పెట్టారు. ఫోన్‌లో మాట్లాడిన ఆడియో ఏసీబీ బయటపెట్టింది. "మనోళ్లు బ్రీఫ్డ్ మీ" వాయిస్ చంద్రబాబుదేనని ఫోరెన్సిక్ నిర్ధారించింది.

**అందుకే సీబీఐ ఈ కేసు దర్యాప్తు చేయాలి: ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి**

ఈ కేసుపై ఎమ్మెల్యే ఆర్కే.. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసులో చంద్రబాబును ముద్దాయిగా చేర్చాలని పిటిషన్ వేశానని తెలిపారు. దర్యాప్తును సైతం సీబీఐకి అప్పగించాలని పిటిషన్‌లో పేర్కొన్నానని ఆయన తెలిపారు. 2015లో ఓటుకు నోటు కేసు జరిగింది. 2017లో సుప్రీం కోర్టులో కేసు వేశాను. గత ఐదు నెలల్లో చిన్న చిన్న కారణాలతో కేసు వాయిదా కోరారు. రేపు కేసు విచారణ జరగబోతుంది" అని తెలిపారు. అన్ని సాక్ష్యాలు ఉన్నా కేసు విచారణ ఆలస్యం కావడం తప్పుడు సంకేతాలు పంపుతుంది. ఏడేళ్లయినా విచారణ జరగకపోతే ఇక సామాన్యులకు న్యాయం అందుతుందా?. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికారు. తెలంగాణ ఏసీబీ ఈ కేసును సరిగా విచారణ చేయడం లేదు. అందుకే సీబీఐ ఈ కేసు దర్యాప్తు చేయాలి. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలి. ఇవి కాక మరో మూడు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మత్తయ్య, సెబాస్టియన్ కూడా దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అలాగే మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ కూడా ఈ కేసును మధ్యప్రదేశ్ కు బదిలీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ కేసులో సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చింది. ఇన్ని కేసులున్నా, చంద్రబాబు సిగ్గు లజ్జా లేకుండా బుకయిస్తున్నారు" అని ఎమ్మెల్యే ఆర్కే మండిపడ్డారు.

ఏడేళ్లయినా చిన్న కారణాలతో సాగదీస్తున్నారు. రెడ్ హ్యాండెడ్‌గా ఆడియో, వీడియోలో దొరికినా దొరలా తిరుగుతున్నారు. నోట్ల కట్టలతో దొరికిన వ్యక్తి తెలంగాణ సీఎం అయ్యారు. నోట్లు పంపిన వ్యక్తి సీఎం కావాలని తిరుగుతున్నారు. అన్ని సాక్ష్యాలు ఉన్నా కేసు ఆలస్యం అయితోంది. ముద్దాయి ఎవరో అందరికీ తెలిసినా దర్జాగా తిరుగుతున్నారు. ఇకనైనా న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగేలా సంకేతాలు ఉండాలి. ఓటుకి నోటు కు సంబంధించి ఐదు కేసులు సుప్రీంకోర్టులో ఉన్నాయి. ఐదు కోట్లకి బేరం కుదుర్చుకుని, యాభై లక్షలు రేవంత్ ఇస్తూ పట్టుబడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఇన్నాళ్లు ఈ కేసులో ఆలస్యం చేసింది. ఇప్పుడు మాత్రం కేసు బదిలీ అడుగుతున్నారు. రాజకీయ స్వార్థంతో కేసు గురించి పట్టించుకోలేదు" అని ఆర్కే పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



-మొదటి పేజి తరువాయి

వరకు స్వామివారి కల్యాణ క్రతువు ఉంటుంది.

**ఒంటిమిట్టలో 22న సీతారాముల కల్యాణం**

ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్టలో కోదండరాముడి వార్షిక మహోత్సవాలు నేటి నుంచి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 22వ తేదీన రాత్రి సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది. రాములవారి కల్యాణం లక్షమంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఒంటిమిట్టలో 23న రథోత్సవం నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఒంటిమిట్టలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

## అసెంబ్లీ ఎన్నికల సమయంలో కవితను ఎందుకు అరెస్ట్ చేయలేదని కాంగ్రెస్సే అడిగింది: బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**బీఆర్ఎస్ తెలంగాణలో తుడిచిపెట్టుకుపోయిందన్న లక్ష్మణ్**

**లోక్ సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కూడా తుడిచిపెట్టుకుపోతుందని జోస్యం**

**బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందని అబద్దపు ప్రచారం చేసి కాంగ్రెస్ గెలిచిందని వ్యాఖ్య**



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవితను ఎందుకు అరెస్ట్ చేయలేదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు అడిగారని... ఇప్పుడేమో కేసీఆర్, రేవంత్ రెడ్డి దూప్ ఫైటింగ్ చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఇప్పటికే తెలంగాణలో తుడిచిపెట్టుకు పోయిందని వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ కూడా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు కాంగ్రెస్ నేతలు ప్రజల ఆగ్రహాన్ని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. బీజేపీని ఎదుర్కోవడానికి కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. వాళ్లు చేసేది అంతా దూప్ ఫైటింగ్ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబద్దపు ప్రచారం చేసి లబ్ధి పొందిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి డబుల్ డిజిట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.